Sweken
WE ARE HIRING !!
POWER BI SPECIALIST
DATA ANALYST
INTERESTED CANDITATES
PLEASE SEND YOUR RESUME TO
MAIL: careers@sweken.com
PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
విశాఖపట్నం, విజయనగరం,
పార్వతీపురం, శ్రీకాకుళం, పాలకొండ
పట్టణాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 7013785256, 9959867303

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 129 విశాఖపట్నం, 28 ఫిబ్రవరి 2025 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ప్రజాస్వామ్య దేశంలో ఓటే ఆయుధం : చంద్రబాబు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన సీఎం, మంత్రి నారా లోకేష్

అమరావతి, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- ప్రజాస్వామ్య దేశంలో ఓటే అతిపెద్ద ఆయుధం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అభిప్రాయాన్ని తెలపడానికి, ప్రజాస్వామ్యాన్ని చైతన్య పరచడానికి ఓటు ద్వారా అవకాశం కలుగుతుందన్నారు. కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉండవల్లిలోని గాదె రామయ్య సీతారామ్మ ఏపీయూపీ స్కూల్ బూత్‌లో ముంత్రి నారా లోకేష్ కలిసి వెళ్లి ఓటు వేశారు. అనంతరం మాట్లాడుతూ

(మిగతా 2లో)

విజేత ఎవరో?

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ప్రశాంతంగా ముగిసింది.

(మిగతా 2లో)

సమాచారమ్ నెట్‌వర్క్: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, గుంటూరు-కృష్ణా,

హరోం హర.!

శివరాత్రి జాగరణ పుణ్య స్నానాలకు పోటెత్తిన భక్తులు

విశాఖపట్నం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- విశాఖసాగర తీరంలో తెన్నేటి పార్క్,సీతకొండ, రుషికొండ, తొట్లకొండ, భీమిలి తీరాలలో భక్తిశ్రద్ధలతో భక్తజన సముద్రం తీరంవెంబడి ఆర్కేబీచ్, శివరాత్రి స్నానాలు.

ఆర్టీసీ బస్సులో పర్స్ కోసం తనిఖీ

విజయవాడ, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- ఆర్టీసీ బస్సులో పర్స్ పొయిందని ఓ ప్రయాణికులు ఫిర్యాదు

వ్యక్తి వద్ద రూ. 44 లక్షల గుర్తింపు

చేయడంతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అయితే పర్సు దొరకలేదు కానీ రూ. 44 లక్షల25 వేల నగదు దొరికింది. దీంతో పోలీసులు ఒక్కసారిగా షాక్ గురయ్యారు. ఈ డబ్బును విజయవాడ కృష్ణలంక పీఎస్‌కు తరలించారు. కృష్ణలంక పరిధిలో బస్సులో ఓ ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. అయితే సడెన్‌గా

(మిగతా 2లో)

ఏపీ, తెలంగాణలో తాగునీటికి మొదటి ప్రాధాన్యం : కేఆర్ఎంబీ

హైదరాబాద్, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ రెండు రాష్ట్రాల్లో ఉన్న పంటలను దృష్టిలో ఉంచుకొని శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డు సమావేశంలో నిర్ణయించారు. చైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో బోర్డు

(మిగతా 2లో)

ఆయా అత్యుత్సాహం వల్లే శిశువుల తారుమారు

కేజీహెచ్ సూపరింటెండెంట్

విశాఖపట్నం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- విశాఖ కేజీహెచ్‌లో శిశువుల తారుమారు ఘటనలో పురోగతి లభించింది. అధికారులు శిశువులను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు . ఈ ఘటనపై కేజీహెచ్ సూపరింటెండెంట్ శివానంద మాట్లాడుతూ ఏడుగురు సభ్యులతో విచారణ జరిపించినట్లు తెలిపారు. శిశువులు తారుమారు అనేది ఎప్పుడూ జరగలేదన్నారు. ఇప్పుడు ఆయా అత్యుత్సాహం వల్లే ఇలా జరిగిందని శివానంద వెల్లడించారు . విశాఖ కేజీహెచ్‌లో శిశువుల తారుమారు ఘటన బుధవారం రాత్రి కలకలం రేపింది. గ్నెనకాలజీ వార్డులో ఒక కుటుంబానికి ఇవ్వాల్సిన శిశువును మరో కుటుంబానికి ఇచ్చింది. అప్పగించారు. దీంతో తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. తమ నిజమ్మైన శిశువును అప్పగించాలని డిమాండ్ చేశారు. దీంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్‌శివానంద సీరియస్ అయ్యారు. ఈ

(మిగతా 2లో)

అర్థమైందా రాజా..!

పోసాని కృష్ణమురళి అరెస్టుపై నెట్టింట సెటైర్లు

'జగన్ హయాంలో నాటి బూతు బాకా.. పోసాని కృష్ణమురళి పాపం పండిరది' అంటూ టీడీపీ విమర్శిస్తోంది. 'నీ పాపం పండిరది రాజా.. అనుభవించు' అంటూ సోషల్ మీడియా వేదికగా సెటైర్లు వేస్తోంది. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై అసభ్యకర, అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో హైదరాబాదులో సినీ నటుడు, రచయిత పోసాని కృష్ణ మురళిని ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. వైసీపీ హయాంలో చంద్ర బాబు, పవన్ కుటుంబంపై పోసాని ఒంటికాలిపై లేచేవారు. ఇదే విషయాన్ని టీడీపీ గుర్తుచేస్తోంది. జగన్ ఇచ్చిన ఏపీఎఫ్‌డీసీ ఛైర్మన్ పదవి కోసం కృష్ణ మురళి సీఎంగా మాట్లాడారని విమర్శిస్తోంది. తనకు అన్యాయం పెట్టిన సినీ పరిశ్రమటటనా ఇష్టం వచ్చినట్లు రెచ్చిపోయాడని టీడీపీ మండిపడుతోంది. మరోవైపు పోసానికి అండగా ఉంటామని జగన్ చెప్పడం ద్వారా.. ఆయన తన హయాంలో జరిగిన నేరాలు ఘోరాలు అన్నీ తానే చేయించానని పరోక్షంగా ఒప్పుకున్నట్లేనని టీడీపీ ఆరోపిస్తోంది.

వైసీపీ ఓడిపోయిన తర్వాత పోసాని కృష్ణ మురళిటట రాష్ట్రవ్యాప్తంగా పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. దీంతో రాజకీయాల గురించి తాను ఇక మాట్లాడను.. అంటూ ఆయన తప్పించుకోవడానికి ప్రయత్నించారు. కానీ '100 ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రకు వెళ్తే మాత్రం చేసిన పాపం పోతుందా రాజా..?' అంటూ సోషల్ మీడియా వేదికగా టీడీపీ ప్రశ్నిస్తోంది.

పోసానిపై మరో కేసు నమోదు

సినీ నటుడు, రచయిత పోసాని కృష్ణమురళిపై నమోదుచేసిన కేసులు కోర్టు వరకు వెళ్లకముందే మరో కేసు నమోదు అయింది. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు పోలీస్ స్టేషన్లో పగడాల వెంకటేష్ అనే వ్యక్తి ఈనెల 20న పోసాని కృష్ణమురళిపై ఫిర్యాదు చేశారు. దీంతో గురువారం ఆయనపై బిఎన్ఎస్ యాక్ట్ 195, 114, 75, 79 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు ఓబులవారిపల్లె పీఎస్‌లో పోసాని విచారణ కొనసాగుతోంది. ఎస్పీ విద్యాసాగర్, సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సుమారు 5 గంటల పాటు

(మిగతా 2లో)

కోమాలో భారతీయ విద్యార్థిని..

వీసా ఇంటర్వ్యూకు అమెరికా ఓకే

ఢిల్లీ, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- కోమాలో ఉన్న భారతీయ విద్యార్థిని కుటుంబం అభ్యర్థనపై అమెరికా నుంచి స్పందన వచ్చింది. భారత ప్రభుత్వం సంప్రదింపుల నేపథ్యంలో వీసా ఇంటర్వ్యూకు యూఎస్ అవకాశం కల్పించింది. శుక్రవారం ఉదయం 9 గంటలకు స్లాట్ కేటాయించింది. వీసా కోసం బాధితురాలి తండ్రి చేస్తున్న ప్రయత్నాలు తమ దృష్టికి రావడంతో భారత విదేశాంగ శాఖ అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అగ్రరాజ్యం నుంచి సానుకూలంగా స్పందించింది.

వీసా లేక అత్యవసర ప్రయాణానికి అనుమతి ఇవ్వాలంటూ భారత విదేశాంగశాఖకు చెందిన అమెరికా విభాగం అక్కడి ప్రభుత్వాన్ని సంప్రదించినట్లు సమాచారం. కాలిఫోర్నియా యూనివర్సిటీలో పీజీ చేస్తున్న నీలమ్ శిందే ఫిబ్రవరి 14న రోడ్డు ప్రమాదానికి

(మిగతా 2లో)

అక్కడ వృధా... ఇక్కడ వ్యథ

- ఒకచోట నీరు రాదు.. మరోచోట ఆగదు
- ప్రధాన రహదారి కుళాయిల్లో నీరు నేలపాలు

- సాయి నగర్‌లో నీరందక స్థానికుల దాహం కేకలు.
- చింతపల్లిలో నీటి పరిస్థితిపై ప్రత్యేక కథనం.

చింతపల్లి, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్): అయితే అతివృష్టి లేకపోతే అనావృష్టి అన్న చందంగా తయారయింది చింతపల్లిలో నీటి పరిస్థితి. వేనవిని దృష్టిలో ఉంచుకుని నీటి సమస్యను నివారించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కార్య చరణ ప్రణాళికలు వేసుకుని ప్రకట నలు చేస్తున్నప్పటికీ వాస్తవ పరి స్థితుల్లో అందుకు భిన్నంగా దర్శనమిస్తున్నాయి. ఒకవైపు నీరు రాక మహిళలు అవస్థలు పడుతుంటే మరోవైపు మీరు వృధాగా పోతున్నా పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు.

మండల కేంద్రమైన చింతపల్లిలో సుమారు 20 వేల మందికి పైగా జనాభా నివసిస్తున్నారు. అందుకు అనుగుణంగా ప్రజల దాహార్తిని తీర్చేం దుకు అధికారులు వాటర్ ట్యాంకును నిర్మించారు. ఈ వాటర్ ట్యాంక్ ద్వారా పైపులు అమర్చి గ్రామంలోని అన్ని వీధులకు నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టారు. గ్రామంలోని కొన్ని వీధులు నీరు సరఫరా పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ సాయి నగర్ వీధి పరిస్థితి మాత్రం దయనీయంగా ఉంది. కాగా సాయి నగర్ లో మాత్రం కుళాయిలు వేసినప్పటికీ వాటి ద్వారా నీరు రావడం లేదు.

(మిగతా 2లో)

చివరి అంకానికి రెస్క్యూ ఆపరేషన్

6 రోజులుగా టన్నెల్ లోపలే 8 మంది కార్మికులు కుటుంబ సభ్యుల ఆందోళన

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- టన్నెల్ ప్రమా దంలో సహాయక చర్యలు చివరి అం కానికి చేరుకున్నాయి. ప్రమాదం జరిగిన కార్మికులు చిక్కుకుపోయా రని భావిస్తున్న ప్రాంతానికి సహాయక బృందాలు చేరుకున్నాయి. 'ఎవరైనా ఉన్నారా?' అంటూ శబ్దాలు చేస్తూ కార్మికుల జాడ కోసం గాలింపు కొనసాగిస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో సొరంగం 14 కిలోమీటర్ వద్ద ఈ నెల 22వ తేదీన ప్రమాదం జరిగింది. టన్నెల్ బోరింగ్ మెషీన్‌తో పనులు ప్రారంభించగానే.. ఒక్కసారిగా భూకంపం వచ్చినట్లు సొరంగమంతా ఊగిపోయింది. పైభా గం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది.

ఈ ప్రమాదం నుంచి 40 మంది కార్మికులు సురక్షితంగా బయట పడగా మరో ఎనిమిది మంది లోపలే చిక్కుపోయారు. అప్పటి నుంచి సహా యక బృందాలు రెస్క్యూ ఆపరేషన్ చేస్తూనే ఉన్నాయి. ఉబికి వచ్చిన నీటితో మట్టి తడిసి ఉండడంతోనే ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. అయితే ఆరు రోజులు గడిచినా.. ఎస్-ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదవశాత్తు చిక్కుకుపోయిన 8

(మిగతా 2లో)

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్

జి.మాడుగుల, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారం):- మండల కేంద్రంలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని(38) జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ గురువారం సందర్శించారు. పోలింగ్ సరళిని ఎన్నికల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సజావుగా పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 5, 6న గీతం వర్సిటీలో కెరీర్ ఫెయిర్

విశాఖపట్నం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారం):- విశాఖపట్నం గీతం యూనివర్సిటీలో వచ్చే నెల 5, 6 తేదీల్లో నాస్కామ్, ఏపీ ప్రభుత్వం నయుక్తంగా కెరీర్ ఫెయిర్ నిర్వహించనున్నాయి.ఈ కార్యక్రమంలో ఐటీ, ఐటీఈఎస్ 49 కంపెనీలలో యువతకు సుమారు 10వేల ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఇవాళ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించారు. 2024, 2025లో ఉత్తీర్ణుల్కెన నిరుద్యోగ యువతీ, యువత రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఇదిలా ఉండే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన అనంతరం లోక్షెట్టిపీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ, ఉభయగోదావరి, కృష్ణ-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికల పోలింగ్ సరళిపై అందుబాటులోని పార్టీ నేతలతో వార్ రూమ్ లో మంత్రి సమావేశం నిర్వహించారు. పోలింగ్ తీరుతెన్నులు, పార్టీ నేతలు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. అందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని ఇంఛార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులకు ఆదేశించారు. పోలింగ్ తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నేతలకు సూచనలు చేశారు.

పోసానిని కలిసేందుకు వైసీపీ నేతల యత్నం

ఓబులవారిపల్లె పీఎస్ వద్ద ఉద్రిక్తత

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారం):- కులాల పేరుతో దూషించడం, ప్రజల్లో వర్గ విభేదాలు సృష్టించారని నటుడు, వైసీపీ మాజీ నేత పోసాని మురళీకృష్ణ పై చెన్నరాజుపాడు మాజీ సర్పంచ్ జోగినేని మణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయనపై అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పీఎస్‌లో 196, 352 (2), 111 రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు అయ్యాయి. బుధవారం రాత్రి హైదరాబాద్ రాయదుర్గం లోని ఇంట్లో పోలీసులు అదుపులోకి తీసుకుని ఇవాళ ఉదయం ఓబులవారిపల్లె పీఎస్‌కు తీసుకొచ్చారు. ఈ క్రమంలోనే పోసానిని కలిసేందుకు వైసీపీ నేతలు తీవ్రంగా ప్రయత్నించారు. దీంతో ఆక్కడి ఉన్న పోలీసులు వారిని స్టేషన్‌లోకి అనుమతి లేదంటూ అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, వైసీపీ శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

పశ్చిమ బెంగాల్ వాసి అప్పగింత

విశాఖపట్నం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారం):- పశ్చిమ బెంగాల్, పచ్చిమ బర్ధమన్ జిల్లాలోని రాణిగంజ్ నివాసి అయిన మొహమ్మద్ హైదర్ షేక్ (40), చిన్నప్పటినుండి పెయింటింగ్ పని చేస్తున్నాడు. పెళ్ళయ్యాక సొంత దుకాణం పెట్టాడు, సరిగా నడపలేక అప్పులపాలై అందోళనతో వ్యాధిగ్రస్తుడయ్యాడు. రాణిగంజ్ లో కొంత ట్రీట్మెంట్ తీసుకున్నా పూర్తిగా నయం కాకపోవడంతో రెండు సంవత్సరాల క్రితం ఇళ్ళు వదిలి పారిపోయాడు. వైజాగ్ లో ఏయూటీకి పట్టుబడ్డాక, సంస్థ అందించిన సేవలకు బాగా కోలుకున్నాడు. హైదర్ ను శ్రద్ధా సిబ్బంది వైజాగ్ నుంచి నేరుగా తీసుకుని వెళ్లి తల్లి, భార్య, అన్నదమ్ములకు క్షేమంగా అప్పగించడం జరిగింది.

పాడేరు ఘాట్‌లో ఆర్టీసీ బస్సు బోల్తా

పాడేరు, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారం):- పాడేరు ఘాట్‌లో ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 10 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. పాడేరు నుంచి విశాఖపట్నం వెళ్తున్న బస్సు ఘాట్ రోడ్డులో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 10 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను పాడేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

పూర్ణ్యకుంభం పట్టిన ఆర్టీసీ బస్సు

పాడేరు, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారం):- పాడేరు ఘాట్‌లో ఆర్టీసీ బస్సు

పోటాపోటీ గా ఎమ్మెల్సీ ఎన్నికలు

చోడవరం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా సాగింది. ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు స్వయంగా శిబిరంలో పాల్గొని, కూటమి బలపరిచిన ఏపీటిఎఫ్ సంఘం నాయకులు పాకలపాటి రఘువర్మను గెలుపునకు కృషి చేశారు. పీఆర్టీయూ గాదె శ్రీనివాసులు నాయుడు కోసం, యూటీఎఫ్ విజయగౌరి గెలుపు కోసం ఆయా సంఘాలు పనిచేశాయి. చోడవరం నియోజకవర్గంలో మొత్తం 440 మంది ఓటర్లు ఉండగా, చోడవరం మండలం లో 30, బుచ్చెయ్యపేటలో 34, రావికమతం లో 52, రోలుగుంట మండలంలో 48 ఓటర్లు ఉన్నారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు పోలీసులు పటిష్టంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

శ్రీకృష్ణ ఆలయ ప్రారంభోత్సవానికి ప్రముఖులకు ఆహ్వానం

కె.కోటపాడు, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- మండలంలో సిగందొర పాలెం గ్రామంలో మార్చి 3వ తేదీన జరిగే శ్రీకృష్ణ.ఆలయం ప్రారంభోత్సవ సందర్భంగా భారత చైతన్య యువజన పార్టీ అనకాపల్లి జిల్లా పార్లమెంటు అభ్యర్థి డా..నమ్మి. అప్పలరాజు తో కలసి, గోపాలపట్నం సి ఐ. గొలగాని అప్పారావు ను ఆహ్వానించమని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా యాదవ సంఘం మీడియా ఇంచార్జ్ ఎలమంచిలి ధర్మారావు, కె. కోటపాడు మండల అధ్యక్షుడు నంబారు అప్పారావు, కాయిత సత్యనారాయణ లు కలిసి పాల్గొన్నారు.

కళ్యాణపు లోవలో పోటెత్తిన భక్తజనం

రావికమతం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- మహాశివరాత్రి పర్వతనం పురస్కరించుకుని రెండవ రోజు కళ్యాణపులోవలో భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా శివరాత్రి ఉత్సవాలను తిలకించేందుకు వచ్చిన భక్తులు గత రాత్రి జాగారం చేసి ఉదయాన్నే కల్యాణపులోవ రిజర్వాయర్లో నదీ స్నానమాచరించి అనంతరం స్వామివారి దర్శనం చేసుకుని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ తమ ఇళకు తిరుగు ప్రయాణమయ్యారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భారతీయ జ్ఞాన వ్యవస్థ - మేధాయంత్రం

విశాఖపట్నం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- స్థానిక యం.వి.పి. కోలనీలో సమావేశమందిరంలో "ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అనే అంశంపై శ్రీ గోపీ కుమార్ బులుసు, సి.టి.ఓ సాంఖ్య టెక్నాలజీస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అతిథి ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమం సెంటర్ ఫర్ ది స్టడీస్ ఆఫ్ హ్యూమన్ అండ్ స్పిరిట్యువల్ మరియు ఇండియన్ నాలెడ్జి సిస్టమ్స్ అండ్ ఆర్టి ఫిషల్ ఇంటెలిజెన్స్ సంయుక్తంగా నిర్వహించారు. ప్రపంచంలోని ఏ భాషకైనా వ్యాకరణమే ప్రధాన భూమిక వహిస్తుందని, సంస్కృత వ్యాకరణానికి మూల పురుషుడైన పాణిని వ్యాకరణ సుత్రాలు ఏ కాలాని కైన విలువ నిస్తాయని మేధా యంత్రం ద్వారా వాటిని పొందుపరిచి సంస్కృతం, తెలుగు లను కంప్యూటరీకరించి ఆధునికంగా అభివృద్ధి చెందుతున్న చాట్ జిపిటి ఇత్యాదు లలో సాంకేతిక రచనా సరళి కి దోహద పడి భాషా విద్యార్థులకు ఉద్యోగ అవకాశము లను కల్పించడంలో దోహదపడుతుంది అన్నారు. ఆచార్య ప్రగడ రాజగణపతి గారు, పౌరసంబంధాల అధికారిణి శ్రీమతి శేష పద్మ, ఆచార్య డి సరిత, శ్రీయుతులు డి.గిరిధర్ డైరక్టరు, యు.జి కోర్సులు అధ్యాపక బృందం, డాక్టర్ వారణాసి వేంకటేశ్వర శర్మ డిప్యూటీ డైరక్టరు. సెంటర్ ఫర్ ది స్టడీస్ ఆఫ్ హ్యూమన్ అండ్ స్పిరిట్యువల్ వాల్యూస్ నుండి పాల్గొన్నారు. డాక్టర్ జి. లక్ష్మినారాయణ, వందన సమర్పణ చేశారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు నం.: CWAT-Land-Licensing-JDB

పని పేరు: జగ్దల్‌పూర్ (జెడిబి) గూడ్స్ షెడ్ వద్ద రైల్ (అవుట్‌వర్డ్ / ఇన్‌వర్డ్) ద్వారా రవాణా కొరకు కమోడిటీస్ వంటి తాత్కాలిక స్టోరేజ్ సదుపాయం నెలకొల్పుట కొరకు 05 (ఐదు) సంవత్సరాల కాలానికి జగ్దల్‌పూర్ రైల్వే స్టేషన్ వద్ద 109132 చ.మీ.ల భూమి యొక్క ల్యాండ్ లీజింగ్ కాంట్రాక్ట్.

టెండరు విలువ: 1వ సంవత్సరం - లైసెన్స్ ఫీజు రూ.60,16,300/-, బయానా రూ.6,01,700/-, పూర్తిచేయు కాలం: 05 సం.లు.

టెండరు తెరుచు తేది మరియు సమయం: 18.03.2025న 1100 గం.కు.

ఈ టెండరుపై మాన్యువల్ ఆఫర్లు స్వీకరించబడవు. మరియు లేట్ మాన్యువల్ ఆఫర్లు పరిశీలన లేకుండా తిరస్కరించబడును.
పై ఇ-టెండరు యొక్క ఇ-టెండరు దాక్యుమెంట్లు కలుపుకుని పూర్తి సమాచారం వెబ్‌సైట్ www.ireps.gov.in లో లభిస్తుంది.

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్/వాల్తేరు

PR-1029/P/24-25

రావికాంతం మండల కేంద్రంలో ప్రశాంతంగా పోలింగ్

రావికమతం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- మండలం జడ్పీహెచ్ స్కూల్లో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎలక్షన్ మొత్తం ఓట్లు 52 కి సాయంత్రం 4 గంటలకు 51 ఓట్లు పోలైనవి అని 98.07% పర్సెంట్ పోలైనవి అని, నర్సీపట్నంలో డబల్ ఎంట్రీ పడటం వల్ల ఒక ఒక ఓటు పోయిందని తెలిపారు. అలాగే రోలుగుంట మండలం ఎం.పీ.పీ స్కూల్లో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎలక్షన్ మొత్తం ఓట్లు 48 కి సాయంత్రం 4 గంటలకు పూర్తి ఓట్లు పోలైనవి,100% పర్సెంట్ ఓట్లు పోలైనవి ఇందులో పురుషులు 25,స్త్రీలు.2 మొత్తం 48 ఓట్లు కాగా సత శాతం ఓట్లు పూర్తయ్యాయని ఎన్నికల నిర్వహకులు తెలిపారు.రోలుగుంట మరియు రావికమతం ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయని తెలిపారు.

సుగర్ ఫ్యాక్టరీ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

ఆంధ్రప్రదేశ్ చెరకు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి అప్పారావు
గోవాడ సుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం పై విరుచుకుపడ్డ చెరకు రైతులు

అనకాపల్లి, ఫిబ్రవరి 27 (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):- గోవాడ సుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ సమస్యలు పై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని క్రషింగ్ సామర్థ్యాన్ని పెంచాలని లేకపోతే రైతాంగం పెద్ద ఎత్తున ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే పరిస్థితులు ఏర్పడతాయని ఆంధ్రప్రదేశ్ చెరకు రైతుల సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రీ అప్పారావు హెచ్చరించారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీ లో విద్యుత్ సమస్యలు వలన ఫ్యాక్టరీ ఆగిపోవడంతో గురువారం రైతులు పెద్ద ఎత్తున రోడ్డుకి అడ్డంపడి ఫ్యాక్టరీ యాజమాన్యం, ప్రభుత్వం యొక్క ఉదాసీనతపై విరుచుకుపడ్డారు. సంవత్సరానికి 5 లక్షల టన్నుల క్రసింగ్ చేసే సుగర్ ఫ్యాక్టరీ ఈ ఏడాది సీజన్ లో అనేక సమస్యలు తో దాఫాదాఫాలు గా ఆగిపోవడం రైతులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు ఇవ్వడంలో గాని క్రషింగ్ సామర్థ్యాన్ని పెంచడంలో గాని పూర్తిగా విఫలమైనది. రాష్ట్రంలో 11 సహకార షుగర్ ఫ్యాక్టరీలు ఉంటే అనకాపల్లి జిల్లాలో గోవాడ ఫ్యాక్టరీ ఒకటే క్రషింగ్ చేస్తుంది. ఆ ఒక్క ఫ్యాక్టరీకి ప్రభుత్వం సహకరించకపోతే రైతులు మీద ఈ ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఎలాంటిదో తెలియజేస్తుందని రైతాంగం పెద్ద ఎత్తున ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే పరిస్థితులు కల్పించుకోకుండా ఉండాలంటే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని క్రషింగ్ సామర్థ్యాన్ని పెంచాలి ఫ్యాక్టరీ యాజమాన్యం కి కూడా బాధ్యతగా ఉండాలి లేకపోతే ఆంధ్రప్రదేశ్ సంఘం పెద్ద ఎత్తున రైతులు సమీకరిస్తుందని ఆంధ్రప్రదేశ్ చెరకు రైతుల సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రీ అప్పారావు హెచ్చరించారు.

మత్స్యగుండంలో పరమశివునికి ప్రత్యేక పూజలు చేసిన గిడ్డి ఈశ్వరి

జి.మాడుగుల, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి శైవ క్షేత్రం మత్స్య గుండంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆ మహా పరమశివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి శాస్త్రోక్తంగా అర్చనలు చేశారు. అనంతరం మత్స్యంలకు పూజలు నిర్వహించి మీడియాతో మాట్లాడారు. ఆ మహా పరమశివుని ఆశీస్సులు గిరిజన ప్రజలందరి పైన ఉండాలని వారంతా ఆయురారోగ్యాలతో చూడాలని తాను పూజలు నిర్వహించినట్లుగా ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు. మహాశివరాత్రికి సంబంధించిన ఏర్పాట్లు ప్రభుత్వం సంతృప్తికరంగా చేసిందని తెలిపారు.

ప్రశాంతంగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్

చింతపల్లి, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ గురువారం చింతపల్లిలో ప్రశాంతంగా జరిగింది. ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి ఉపాధ్యాయ శాసనమండలికి పది మంది బరిలో ఉన్నప్పటికీ ఈ ప్రాంతానికి సంబంధించి ఏపీటీఎఫ్ నుంచి కూటమి పార్టీలు బలపరిచిన అభ్యర్థి పాకలపాటి రఘువర్మ, పి ఆర్ టి యు నుంచి గాదె శ్రీనివాసులు నాయుడు, అదే క్రమంలో ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ నుంచి కోరెడ్ల విజయ గౌరీ లు బరిలో ఉన్నారు. ఈ మేరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసారు. దీంతో గురువారం ఉదయం 8 గంటలు నుంచి పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అయింది.. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయమే పోలింగ్ కేంద్రానికి చేరుకొని తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. ఇలా ఉండగా పోలింగ్ నిర్వహణలో ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు తలెత్తకుండా ఉండేం దుకు అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల కు సంబంధించి , చింతపల్లి మండలం లో 188, గూడెం కొత్త వీధి మండలం లో 123, కొయ్యూరు మండలంలో 161 మంది ఉపాధ్యా యులు ఓటర్లుగా నమోదు అయి ఉన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి పదిమంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి ప్రధానంగా 3 అభ్యర్థులు ఎన్నికలలో పోటీలో ఉన్నారు. వీరిలో ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పి డి ఎఫ్) అభ్యర్థినిగా కోరెడ్ల విజయ గౌరీ, ఏపీటీఎఫ్ అభ్యర్థిగా పాకలపాటి రఘువర్మ, పి ఆర్ టి యు అభ్యర్థిగా శ్రీనివాసుల నాయుడు పోటీలో ఉన్నారు. ఈ కార్యక్రమాలలో పాకలపాటి రఘు వర్మకు మద్దతుగా తెలుగుదేశం పార్టీకి చెందిన అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, తమ్మంగుల ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, సీనియర్ నాయకులు లక్ష్మణరావు, బేతాళుడు, చెన్న కేశవ నాయుడు, కేసు బాబు, యశ్వంత్, మహేంద్ర, అనిల్, మధు, భీమన్న,, ఏ పీ టి యు కి చెందిన ఉపాధ్యాయులు, అదేవిధంగా గాదే శ్రీనివాసులు నాయుడు కు మద్దతుగా పి ఆర్ టి యు కు చెందిన ఉపాధ్యాయులు, పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరీ కి మద్దతుగా బోనంగి చిన్నయ్య పడాల్, పాంగి ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల మాదిరిగా శిబిరాలు

దేవరాపల్లి, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రశాంతంగా గురువారం జరిగింది. పోలింగ్ బూత్ నెంబరు 84లో 63 మంది ఉండగా అందులో 62 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు 22 మందికి 22 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 41 మందికి 40 మంది హాజరయ్యారు. పోటీలో ఉన్న అభ్యర్థుల బ్యాలెట్ నమూనాలతో ఎవరికి వారు శిబిరాలు ఏర్పాటు చేశారు. పాకలపాటి రఘువర్మ బ్యాలెట్ నమూనాతో ఉన్న శిబిరాన్ని రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్, నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మామిడి దుర్గారావు ఓటింగ్ సరళని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐ టి. మల్లేశ్వరరావు, అదనపు ఎస్ఐ పి. రాములమ్మ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అభ్యర్థులు తరపున ఎవరికి వారు టెంట్లు వేసి శిబిరాలు నిర్వహించారు మండల టిడిపి నాయకులు సూర్యనారాయణ, గొర్లె దేవుళ్ళు, తమడాన ప్రసాద్ జనసేన మహిళా నాయకురాలు ఆవుగడ్డ కృష్ణవేణి, నౌడు అప్పారావు, సింహాచలం నాయుడు, గేదెల సింహాద్రప్పడం, పెద్దాడ వెంకటరమణ, ప్రకాష్, ఎర్రయ్య దొర, సిపిఎం నాయకుడు డి. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తాడిపూడి బాధిత కుటుంబాలకు టీడీపీ, జనసేన నేతల పరామర్శ

కొండబాబు ఆర్థిక చేయూత

తాళ్లపూడి, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- గోదావరి స్నానానికి వెళ్ళి ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయి మరణించిన వార్త తెలుసుకున్న తాడిపూడి గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకుడు నామా కొండబాబు చెన్నై నుంచి హుటాహుటిన బయలుదేరి తాడిపూడి వచ్చి భాదిత కుటుంబాలను కలిసి తను అండగా ఉంటానని, భరోసా ఇచ్చి ఓదార్పు నిచ్చారు. ప్రభుత్వం ద్వారా జరిగే అన్ని సేవలను అందేలా కృషి చేస్తానని, తక్షణ సాయం కింద తన సొంత నిధుల నుండి ఒక్కో కుటుంబానికి ఇరవై ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని నామా కొండబాబు అంద చేసారు.

ఈ కార్యక్రమం లో కొండబాబు తో పాటు సిద్ధన రాధాకృష్ణ, నామా సురేంద్ర కుమార్, లింగంపల్లి సుధీర్ కుమార్, అనపండు, గ్రామస్తులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అండగా ఉంటాం. అచ్చిబాబు కొవ్వూరు నియోజక వర్గ నాయకులు, ఆంధ్ర సుగర్స్ సి.ఎం.డి పెండ్యాల అచ్చిబాబు తాడిపూడి వచ్చి భాదిత కుటుంబాలను పరామర్శించి వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అచ్చిబాబుతో పాటు కొవ్వూరు ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నల గడ్డ సుబ్బరాయ చౌదరి, కంట మణి రామకృష్ణ, మద్దిపట్ల శివ రామకృష్ణ, తాళ్లపూడి మండలం పార్టీ అధ్యక్షులు నామన పరమేశ్, ఉప్పులూరి రమేష్, మద్దుకురి శంకరం, కాకర్ల సత్యేంద్ర , కోటారు వెంకట్రావు, స్థానిక నాయకులు నామా కొండబాబు, ఆటపాకల శేఖర్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జనసేన నాయకుల పరామర్శ :

జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి గాయత్రి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ తాళ్లపూడి మండల అధ్యక్షులు గంట శివరామకృష్ణ, తాళ్లపూడి గ్రామ అధ్యక్షులు తిరుమల శెట్టి రామ్మూర్తి, గొంతు విష్ణుమూర్తి, కామిశెట్టి పోశయ్య, చలపాటి వాసు, ఆటపాకల శ్రీను తదితరులు బాధితుల కుటుంబాలకు వద్దకు వెళ్లి సంతాపాన్ని తెలియజేసారు. కూటమి ప్రభుత్వం ద్వారా వారి కుటుంబాలకు అన్నివేళలా అండ గా ఉంటామని భరోసా ఇచ్చారు.

నేడు గౌరీ పరమేశ్వరుల ఆలయ వార్షికోత్సవం

కే.కోటపాడు, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- మండల కేంద్రం కే కోటపాడు గౌరీ పరమేశ్వర దేవాలయ 9వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం నుండి గౌరీ పరమేశ్వర్ లకు ప్రత్యేక పూజలు ఉదయం 10 గంటలకు గౌరీ పరమేశ్వరుల కళ్యాణం మధ్యాహ్నం అన్నదానం సాయంకాలం సారె ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయని భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సభ్యులు కోరారు.

విశాఖ నేటిచారిత్ర

శుక్రవారం 28-2-2025

ప్రజాస్వామ్య భారత్

ప్రపంచంలోని అన్ని దేశాలలో కంటే భారత్ లోనే ప్రజాస్వామ్యం బలంగా ఉంది. భారత్ లో ప్రజాస్వామ్యం చూసి ఎన్నో దేశాలు నేర్చుకోవలసి ఉంది. నియంతలు ఎక్కువ కాలం నిలదొక్కుకోలేరు. అందుకు పాకిజం, నాజిజమే ఉదాహరణ. అసలు నియంతలు భారత్ లో ఉండరు. ఉన్నా ఎక్కువ కాలం మన జాలలేరు. నేడు పక్క మంతా భారత్ వైపే దృష్టి సారిస్తోంది. భారత్ వంటి అతి పెద్ద దేశాలలో ప్రజాస్వామ్యం బతికి బట్ట కట్టాలంటే మాటలు కాదు. అందుకు నేతలు కూడా క్రమించాలి. మరీ ముఖ్యంగా ప్రజలు నీతి వర్తనులుగా ఉండాలి. అబ్రహం లింకన్ ప్రజాస్వామ్యం పై చెప్పిన నిర్వచనం.

నూటికి నూరు పాళ్ళు భారత్ కు అతికినట్లు సరిపోతుంది. అయ న మాటలలో ప్రజల కోసం, ప్రజల చలన, ప్రజల చేత ఎన్నుకోబడి నదే అసలు సిసలు ప్రజాస్వామ్యం. ఇక్కడ ప్రజలకే అధికారం ఇచ్చారు. తనకున్న ఓటు హక్కు ద్వారా ప్రజానీకం ప్రభుత్వాలను మార్చి వేయగలరు. భారత్ లో ఓటు హక్కు 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునికి ఎటువంటి వివక్ష లేకుండా ఇచ్చారు. ఇక్కడ చదువు కొలమానం కానే కాదు. ఓటర్ కు వయసే ముఖ్యం. అంటే నిర్ణిత వయసు వచ్చిన తరువాత అతనికి / ఆమెకు ఆలోచించే గుణం ఉంటుంది అనేది ఇక్కడ ముఖ్యం. ప్రభుత్వం చే పట్టి కార్యక్రమాలు ప్రజలు నిశితంగా గమనిస్తారు. అభివృద్ధి, సంక్షేమం గమనిస్తారు. రెండు సమ పాళ్ళలో ఉంటే అటువంటి ప్రభుత్వాని ఎన్నుకుంటారు. ఇటీవల జరిగిన అనేక ఎన్నికలలో కూడా అదే రుజువైంది. అందుకే భారత విదేశాంగ మంత్రి జై శంకర్ కూడా భారత్ లో ప్రజా స్వామ్యం ఎప్పుడు విజయవంతం అవుతుంది. ప్రజాస్వామ్యానికి అసలు పురుడా భారతే అని చెప్పడం గమనార్హం. మన పొరుగు దేశాలలో ప్రజాస్వామ్యం విఫలం కావటం, ఆర్థిక సంక్షోభం, అస్థిరత చోటు చేసుకోవడం.. సాక్షాత్తు ప్రధాని పై తిరుగు బాటు చేయడం, ప్రధాని నివాసంలోకి చొరబడటం, చివరికి ప్రధాని పలాయనం చెయ డం చూశాం. అటువంటి అమానుష చర్యలు భారత్ లో మచ్చు కైనా కనిపించవు. కారణం ప్రభుత్వం నిబద్ధతతో, కార్యశీలతో ప్రజారంజకంగా పని చేయటమే. ఒక ప్రధానిని పదవి చ్యుతుని చేయడం అంటే దాని కొన్ని పద్ధతులు ఉన్నాయి. అంతే కాని ప్రధాని నివాసం లోకి చొర బడటం, చివరకు ప్రధాని పారిపోవటం, దాడి చేయటం హేయమైన చర్య. ప్రజాస్వామ్యం బలంగా లేకపోతే, పాలన సరిగ్గా లేకపోతే ఇటువంటి చర్యలు ఉంటాయి. భారత్ లో ప్రజాస్వామ్యం ఎప్పుడూ బలంగానే వుంటుంది. ప్రజలకు అవసరమైన చర్యలు చేపడుతుంది. దానికి ఉదాహరనే 80 కోట్ల మందికి రేషన్ ఉచితంగా ఇవ్వటం. ప్రజలు ఓటింగ్ లో పాల్గొనడం. మ్యూనిచ్లో ఇదే విషయాన్ని మన విదేశాంగ మంత్రి చెప్పడం సరైనదే. దాదాపు 70 కోట్ల మంది ఓటింగ్ లో స్వేచ్ఛగా పాల్గొన్నారు. మా ప్రజాస్వామ్యం ఎన్నో సవాళ్ళ ను ఎదుర్కొని నిలబడింది. అందుకు ప్రజలకు ధన్యవాదాలు అని చెప్పారు. అదే సందర్భంలో కొన్ని దేశాలలో ప్రజాస్వామ్యం సవాళ్ల ఎదుర్కొంటున్నది. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులలో ప్రజలు చూపిన క్రమశిక్షణ ఎన్నదగినది. అంటే ప్రభుత్వానికి, ప్రజలు పూర్తిగా సహకరిస్తున్నట్లే లెక్క. ప్రజలకు లోబడి ప్రభుత్వం, ప్రభుత్వానికి లోబడి ప్రజలు ఉం డటం భారత్ మేనుకున్న ఆదృష్టం. నాటికి, నేటికి విశ్వంలో భారతే అనలు సిసలు ప్రజాస్వామ్యం. అది దేశ ప్రజలందరికీ గర్వకారణం.

పంచాంగం

శుక్రవారం 28-2-2025
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, శిశిరరుతువు
ఫాల్గుణ మాసం

తిథి : శు. పాడ్యమి రా. 3.17
నక్షత్రం : శతభిషం ప. 1.40
వర్జ్యం : రా. 7.25 ల 8.54

తిలుమ చిన్నకథ

జేఆర్డీ టాటా గారి స్నేహితుడికి పెన్నులు పోగొట్టుకునే చెడు అలవాటు ఉండేది . అందుకే చౌక ధరల్లో పెన్నులు కొనుక్కునేవారు, పోగొట్టుకున్నా పరవాలేదని . స్నేహితుడు ఈ విషయాన్ని టాటాకు చెప్పి తన నిర్ణక్ష్యానికి బాధ పడ్డాడు . అప్పుడు ఆయన ఒక చిన్న సలహా ఇచ్చాడు, " మంచి ఖరీదైన పెన్ కొనుక్కోమని . ఆ తరవాత ఏం జరుగుతుందో చూడమని . " స్నేహితుడు ఖరీదైన బంగారు పెన్ కొనుక్కున్నాడు. ఆరెల్ల తర్వాత టాటా గారు అనుకోకుండా స్నేహితుడిని కలిసి, " పెన్నులు పోగొట్టుకునే అలవాటు ఎలా ఉంద " ని అడిగాడు . " ఇప్పుడు నేను నిర్లక్ష్యంగా పెన్నులు పోగొట్టుకోవడం లేదు " నవ్వుతూ చెప్పాడు . పెన్ పోగొట్టుకోక పోవడానికి దాని ధరే కారణం . ఏ వస్తువు అయినా పోగొట్టుకోవడం సహజమే. దానికి మనం ఇచ్చే విలువ పైనే ఆధారపడి ఉంటుంది . " అన్నాడు. జీవితంలో కూడా అలానే జరుగుతుంది . మనం దేనికైతే ఎక్కువ విలువ ఇస్తామో దాన్ని ఒదులుకోం . జాగ్రత్తగా ఉండడం కూడా మన సహజ లక్షణం ఎప్పుడు జాగ్రత్త వహించాలో మనకు బాగా తెలుసు . మనం నిర్లక్ష్యం వహించే వాటి పట్ల అజాగ్రత్తగా వ్యవహరిస్తాం . ఆరోగ్యానికి విలువనిస్తే, తినే ఆహారం పట్ల జాగ్రత్త వహిస్తాం. స్నేహితులకు విలువనిస్తే, వాళ్ళను గౌరవంగా చూస్తాం . డబ్బుకు విలువనిస్తే, ఖర్చు దగ్గర జాగ్రత్తగా ఉంటాం. కాలానికి విలువనిస్తే, సమయాన్ని వృధా చెయ్యం . బాంధవ్యాలకు విలువనిస్తే, వాటిని ఒదులుకోం.

మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్
vspnews4@gmail.com
వాట్సప్ నంబర్ : 9100986585.

చనిపోక ముందే రోమ్‌లో పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలకు రిహార్సల్స్..!

పోప్ ఫ్రాన్సిస్ ఆరోగ్యం క్షీణించింది.. ప్రస్తుతం రోమ్‌లోని జెమెలీ ఆస్పత్రిలో అయనకు చికిత్స అందిస్తున్నారు. శ్వాసకోశ సంబంధిత వ్యాధితో ఆయన బాధపడుతున్నారు. పోప్ ఫ్రాన్సిస్ ఆరోగ్యం సంక్లిష్టంగా ఉన్నట్లు వాటికన్ వర్గాలు వెల్లడించాయి. ఆయన న్యుమోనియాతో బాధపడుతున్నారు. శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ప్రస్తుతం ఆయన వయసు 88 సంవత్సరాలు. అయితే ఫ్రాన్సిస్ చనిపోకముందే ఆయన అంత్యక్రియలకు సంబంధించిన రిహార్సల్స్ జరుగుతున్నట్లు తెలుస్తోంది.

పోప్ అంత్యక్రియలు ఎలా జరుగుతాయి: క్రైస్తవ మతంలో పోప్ కు అత్యున్నత స్థానం ఇచ్చారు. ఆయన ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని చర్చిలకు అధిపతిగా ఉంటారు. ఇలాంటి సమయంలో పోప్ అంత్యక్రియలు ఎలా నిర్వహిస్తారో ఇప్పుడు తెలుసుకుందాం. దీనిపై గత సంవత్సరం నవంబర్ నెలలోనే ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అంతేకాదు తన అంత్యక్రియలు ఎలా నిర్వహించాలో తెలిపే నిబంధనపై పోప్ ఫ్రాన్సిస్ స్వయంగా తుది ముద్ర వేసినట్లు తెలుస్తోంది. పోప్ మరణాన్ని కామెర్లెంగో ప్రకటిస్తారు. వాటికన్‌లో ఈ ముఖ్యమైన పదవిని ప్రస్తుతం 2018లో జన్మించిన కార్డినల్ కెవిన్ ఫారెల్ నిర్వహిస్తున్నారు.

గతంలో పోప్ మరణించినప్పుడు మృతదేహాన్ని చాలా కాలం పాటు బహిరంగంగా ఉంచేవారు.. కానీ ఇప్పుడు కొత్త నిబంధనల ప్రకారం అలా జరగదు. మరణించిన వెంటనే మృతదేహాన్ని శవపేటికలో ఉంచడం తప్పనిసరి. గతంలో మూడు శవపేటికలు ఉంచేవారు. కానీ ఇప్పుడు అది నిలిచిపోయింది. సాధారణ పౌరులు పోప్ మృతదేహాన్ని శవపేటికలో ఉంచిన తర్వాతే చూడగలరు. పోప్ మృతికి 9 రోజుల సంతాప దినాలు పాటించనున్నారు.

నిజానికి పోప్ మరణం తర్వాత ఆయనను సెయింట్ పీటర్స్‌లోని సమాధిలో ఖననం చేస్తారు. కానీ పోప్ ఫ్రాన్సిస్ ఈ నియమాన్ని మార్చారు. ఇప్పుడు పోప్ అంత్యక్రియలు ఏ సమాధిలోనైనా జరగవచ్చు. పోప్ ఫ్రాన్సిస్ తన అంత్యక్రియలను రోమ్‌లోని శాంటా మారియా మాగ్గియోర్ బసిలికా సమాధిలో నిర్వహించాలని కోరుకుంటున్నారు. పోప్ కోరిక అంత్యక్రియల సమయంలో నెరవేరుతుందని చెబుతున్నారు. ఖననం చేసే సమయంలో సమాధిలో నాణేలను ఉంచుతారు. అయితే, ఇది అవసరం లేదు. ఖననం చేసే సమయంలో అతడి పదవీకాలాన్ని ప్రస్తావించే 1000 పదాల పత్రం తయారు చేయబడుతుంది. చరిత్రను కాపాడటానికి ఈ పని జరుగుతుంది.

మీడియా సిబ్బంది సమస్యలపై ప్రధాని స్పందించాలి - ఏఐఎన్ఎఫ్ విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి, 27, (ఆర్.ఎన్.ఐ):- జాతీయ స్థాయిలో జర్నలిస్ట్, నాన్ జర్నలిస్టుల వృత్తి స్వేచ్ఛకు సర్వీస్ నిబంధనలు అత్యంతకిగా ఉన్నాయని, వాటి సవరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా న్యూస్ పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏఐఎన్ఈఎఫ్) జాతీయ కార్యవర్గ సమావేశం (సిడబ్ల్యూసి) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని కోరింది.

ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ కూచిపూడి నృత్య కేంద్రం కూచిపూడిలోని ఎస్ ఎస్ ఎల్ కన్వెన్షన్ సెంటర్ లో 23,24 తేదీలలో రెండు రోజులపాటు జరిగిన ఏ ఐ ఎన్ ఈ ఎఫ్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సమావేశం ఆమోదించిన తీర్మానాలను జాతీయ సీనియర్ ఉపాధ్యక్షుడు చలాది పూర్ణచంద్ర రావు గురువారం ఇక్కడ విడుదల చేశారు.

ప్రస్తుతం అమలులో వున్న వర్కింగ్ జర్నలిస్ట్, నాన్ జర్నలిస్ట్ మిస్లేనియస్ యాక్ట్ 1955 ని రద్దుచేసి కొత్త చట్టం తేవాలని, ప్రస్తుతం సాగుతున్న కొత్త వేతన సవరణ చట్టం తెచ్చే ప్రక్రియను వేగవంతం చెయ్యాలని తద్వారా జర్నలిస్ట్, నాన్ జర్నలిస్ట్ లకు ఆర్థిక పరిస్థితి పెరిగి వారి జీవన ప్రమాణము మెరుగయ్యేలా చూడాలని సమావేశం తీర్మానించినట్లు పూర్ణచంద్ర రావు తెలిపారు.

కొన్ని మీడియా హౌస్ మేనేజ్మెంట్ లు పూర్వంలా కనీసం కాంట్రాక్టు పద్ధతికూడా కాకుండా నేరుగా మీడియా హౌస్ మేనేజ్మెంట్లతో ఏమాత్రం సంబంధము లేకుండా థర్డ్ పార్టీ మధ్యవర్తిత్వం ద్వారా నియామకాలు చేస్తూ వేతన స్లిప్పులు అమలు చెయ్యకుండా లేబర్ చట్టానికి దొరకకుండా జాగ్రత్త పడుతున్నాయని వాటిని నిరోధించేలా చర్యలు తీసుకోవాలని సమావేశం కోరింది.

నూతన వెజ్ బోర్డు సిఫార్సులు వచ్చేవరకు కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ జోక్యం చేసుకుని కనీసం 2011లో అందించిన వేజ్ బోర్డు సిఫార్సులను పునరుద్ధరించి, వెంటనే అమలు చేసేనా జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల పడిపోయిన జీవన ప్రమాణాలు మెరుగు పర్చాలని, అలాగే తీవ్రంగా పెరిగిన నిత్యావసర సరుకుల కొనుగోలు శక్తి మెరుగయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ కి సమావేశం ఏకగ్రీవం గా విజ్ఞప్తి చేసింది.

సమావేశంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చలాది పూర్ణచంద్ర రావు,జనరల్ సెక్రెటరీ వి. బాలగోపాల్ తో పాటు అస్సాం, వెస్ట్ బెంగాల్, ఒరిస్సా, తమిళనాడు, న్యూ ఢిల్లీ, కేరళ, గుజరాత్‌లతో పాటు ఇతర రాష్ట్రాల నుండి సీడబ్ల్యూసి సభ్యులు హాజరయ్యారు.

కాగా తొలిరోజు ఏ పి జే యూ 35 వ వార్షికోత్సవం లోకి ప్రవేశించిన సందర్భంగా జరిగిన సభలో ఏపీజే యూ గౌరవాధ్యక్షులు, మాజీ మంత్రి, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ఏపీజేయూ జెండా ఊపి 35 వ వార్షికోత్సవాన్ని ప్రారంభించి అనంతరం తన అధ్యక్షోపన్యాసంలో జాతీయస్థాయిలో జర్నలిస్టులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

పోసాని కృష్ణమురళి అరెస్ట్ ను ఖండించిన వైఎస్ జగన్

అమరావతి, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- సినినటుడు పోసాని కృష్ణమురళి అరెస్ట్ ను వైయస్ఆర్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఖండించారు. అరెస్ట్ నేపథ్యంలో హైదరాబాద్ లోని ఆయన భార్య పోసాని కుసుమలతను గురువారం ఫోన్ లో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వ పాలన నిరంకుశంగా సాగుతోందని, ఈ అరెస్ట్ విషయంలో పోసాని కృష్ణమురళికి వైయస్ఆర్సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జరుగుతున్న వ్యవహారాలను ప్రజలు, దేవుడు చూస్తున్నారని, కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలన్నారు. పార్టీ తరుపున న్యాయ పరంగా సహాయం అందిస్తామని, ఇప్పటికే పార్టీకి సంబంధించిన సీనియర్ న్యాయవాదులకు ఈ వ్యవహారాన్ని అప్పగించామని తెలిపారు.

అభిమాని ప్రత్యేక బహుమతి.. నారా లోకేశ్ ఆనందం

మంగళగిరి, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- మంగళగిరికి చెందిన టీడీపీ అభిమాని జంజనం మల్లేశ్వరరావు, ఆయన కుమారుడు కార్తికేయ మంత్రి నారా లోకేశ్‌కు ప్రత్యేక బహుమతి అందించారు. ఈ బహుమతిపై నారా లోకేశ్ ఆనందం వ్యక్తం చేశారు. వారు చేతితో నేసిన చేనేత వస్త్రంపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కుటుంబ చిత్రాన్ని రూపొందించారు.

ఈ అరుదైన అనూహ్య కానుకను స్వీకరించిన లోకేశ్ వారి నైపుణ్యాన్ని ప్రశంసించారు. ఇది తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. తండ్రి, కుటుంబ సభ్యుల చిత్రాలతో నేసిన పట్టాన్ని స్వీకరించడం గర్వంగా ఉందని పేర్కొన్నారు.

నియోజకవర్గంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు వారు ఆసక్తి చూపడంపై అభినందించారు. వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు.

మానవుడే మహనీయుడు..!

కుంభమేళా..
దేవుని ఖేలా..మనిషి లీలా..!

కుంభమేళా..
ఇదేదో పూర్తి ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదండోయ్..
మానవతకు అద్దం పట్టిన మహాఘట్టం..
ఎన్నెన్నో గొప్ప కార్యా దృశ్యమాలిక..
అద్భుతాలకు వేదిక..
మనిషి దేనికైతే దూరమైపోయినట్టు
చాన్నాళ్లుగా ఇబ్బంది పడుతున్నాడో
అలాంటి సంఘటనలెన్నో సజీవంగా
ఆవిష్కారమైన కలియుగ అద్భుతం..
నవయుగ చిత్రం..!

కుంభమేళా..
కోట్లాది మంది మనుషులు ఒక్కచోట
శాంతిసామరస్యాలతో జరుపుకున్న మహా వేడుక..
అక్కడ అణువణువునా కనిపించింది
భక్తి మాత్రమే కాదు..
సాయం.. మానవత
వినయం..విధేయత..
వినమ్రత..

ప్రయాగ..హరిద్వార్..
ఉజ్జయిని..నాసిక్..
ఈ నాలుగు క్షేత్రాలలో
అడుగడుగునా కనిపించింది
భక్తులు కాదు..మనుషులు..

అణువణువునా మానవత్వం నింపుకున్న
సిసలైన జీవులు..
అడిగితే సాయం..
అడక్కుండానే సహాయం..
ఏం చేసినా ప్రేమతో..

అక్కడ..తిండికి కొరత లేదు..
అడుగడుగునా స్టాల్స్..
పక్కని ఆహారం..
నువ్వు అడిగితే కాదు..
నీ ఆకలి..
అవసరం తెలుసుకుని ముందుగా
సిద్ధం చేసి ఉంచిన ఫలహారాలు..
శుచిగా..శుభ్రంగా..

ఒకరు కాదు..ఇద్దరు కాదు..
వందల కొద్దీ సేవకులు..
లక్షలు కోట్ల మంది
యాత్రికులకు..నిర్విరామంగా
సేవ చేసిన అపురూప దృశ్యాలు..
కుంభమేళాలో అడుగడుగునా
కనిపించాయి.

ఇదెలా సాధ్యం..
సంకల్పం..దానికి భక్తి తోడై..
సేవా చింతన అయుధమై..
సాక్షాత్కరించిన అద్భుతం.

కుంభమేళా

చివరి రోజున సుమారు
పది కోట్లమంది సంచరిస్తున్నా
ఆహారానికి కొదవలేదు..
ఆదరణకు కొరత కనిపించలేదు..

అన్నా..ఫలానా చోటుకి ఎలా వెళ్లాలి..అని అడిగితే ప్రేమగా చాయ్ ఇచ్చి మరీ తోవ చూపించిన వైనం..
అలసి చెట్టు కిందనో..
బెంటు సీడకో చేరితే
అక్కడ కూడా సేవకుడు ఆహారంతో ప్రత్యక్షం..

అక్కడ సేవ చేస్తున్నారు కదాని..
నీకు సకల సౌకర్యాలు
సమకూరుస్తున్నారు కదాని..
వారెవరో మామూలు వాలంటీర్లని..
రోజు కూలీకి పని చేస్తున్న వర్కర్లని
అనుకునేరు.

ప్లేట్ల కంపెనీ అధినేతలు
అక్కడ ఎంగిలి ప్లేట్లు కడుగుతూ
కనిపిస్తారు..
పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలు
నీకు భోజనం తెచ్చి ఇస్తారు..
వందల ఎకరాల భూస్వామి
ఓ మూల కూర్చుని కూరగాయలు
తరుగుతూ ఉంటాడు..

ప్రతి ఇల్లు..సేవా నిలయమే..
ప్రతి చావిడి.. ఆశ్రమమే..
ప్రతి ఆరామం..
నీ అలసటకు విరామమే..
పైసా వసూల్ లేదు..
చార్జి ఉండదు..
జీవన్ ఊసే వినిపించదు..

ఇది భక్తి మాత్రమే కాదు..
అంతకు మించి..

మానవధర్మ ప్రదర్శన..
మానవతకు పరాకాష్ట..
సాయానికి నిజరూపం..

మనిషి.. సాటి మనిషి పట్ల
చూపిన కనీస ధర్మం..
దీని ఛాయలను మొన్న కోవిడ్
సమయంలో గమనించాం.
పరాకాష్టను కుంభమేళాలో
ప్రతి యాత్రికుడు అనుభూతించాడు..!

అక్కడ అడుగడుగునా
కనిపించింది..

మత ధర్మం మాత్రమే కాదు..
మానవ ధర్మం..
గెలిచింది మతం
మాత్రమే కాదు..
మనిషి..
ఆ మనిషిలోని దేవుడు..
అంతిమ విజయం ఆయనదే..
పరమేశ్వరునిదే..

ఇప్పుడు కదా
మనిషిలోని మనిషిని చూసి..
ఉప్పొంగి ఉరికింది గంగ..
ఇన్నాళ్లుగా మనుషుల పాపాలను కడిగి
పునీతం చేసిన గంగమ్మ తల్లి..
తొలిసారిగాజ
మనిషిని తాకి
తాను పునీతం అయిందేమో..!

సురేష్..9948546286

మార్చి 11న ఐక్యూ నియో 10ఆర్ లాంచ్

విశాఖపట్నం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- యువ యూజర్లు, గేమర్లు, టెక్ ఔత్సాహికుల కోసం రూపొందించిన ఐక్యూ నియో 10ఆర్ ను మార్చి 11న విడుదల చేయనుంది. స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 3 ఆపరేటింగ్ సిస్టంపై పనిచేసే ఈ ఫోన్ 1.7ఎంబం అమ్టుటూ స్కోర్ తో టాప్ టైర్ పెర్ఫార్మెన్స్ ను అందిస్తుంది. గేమర్లు 6043%ఎపాా వేపర్ కూలింగ్ ఛాంబర్ మరియు 2000 హెర్ట్ తక్షణ టచ్ శాంప్లింగ్ సహాయంతో 5 గంటల వరకు స్థిరమైన 90 ఎఫ్పిఎస్ అనుభవాన్ని పొందుతారు.

ఇది 80వాట్ ఫాస్ట్ ఛార్జింగ్ తో భారతదేశం స్లిమ్ 6400 ఎమ్ఏహెచ్ బ్యాటరీ (7.98 మిమీ) కలిగి ఉంది. 1.5కే అమోఎల్ఈడీ డిస్ ప్లే అద్భుతమైన విజువల్స్ ను అందించగా, 50 ఎంపీ సోనీ పొర్ట్రెయిట్ కెమెరా, 32 ఎంపీ ఫ్రంట్ కెమెరా హై క్వాలిటీ షాట్స్ ను క్యాప్చర్ చేస్తాయి. రేజింగ్ బ్లూ, మూన్ నైట్ టైటానియం రంగుల్లో లభించే ఐక్యూ నియో 10ఆర్ హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్లను పునర్నిర్వచించింది.

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పటిష్ట చర్యలు

చింతపల్లి, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు చేపట్టారు. అల్లూరి జిల్లా ఎస్ పి అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా, సీఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఏసీత ల పర్యవేక్షణలో స్థానిక సిఐఎం వినోద్ బాబు, ఎస్.ఐ. వి. వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ మేరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఈ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నారు. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగాయి. పోలింగ్ ప్రక్రియను అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ రెడ్డి సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

వైభవంగా వీరభద్రేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

అనకాపల్లి, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- పట్టణంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 31వ ఆరాధన ఉత్సవాలు, మహా శివరాత్రి మహోత్సవంలో భాగంగా బుధవారం రాత్రి ఆలయం వద్ద శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గోవింద మాంబ కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గురువారం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి నాయకులు కొరుకొండ జగదీష్ అన్న సమారాధన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంప్యూటర్ సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షులు కోసూరి మన్మధరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు కొరుకొండ వెంకటరావు, ప్రధాన కార్యదర్శి సింహాద్రి కోదేశ్వరరావు, కోశాధికారి తుంపాల సతీష్, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు.కామాక్షి కాంట్రాక్టర్స్ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శివ భక్తులకు ప్రసాద వితరణ

విశాఖపట్నం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- సృష్టికి మూలమైన ఆ పరమ శివుడు ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు నగర మేయర్ గొల్లగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె 18 వ వార్డు లంబిని పార్కు వద్ద వైయస్సార్సీపి నాయకులు ఉమ్మడి కళ్యాణ ఆధ్వర్యంలో శివ భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మహా శివరాత్రి పురస్కరించుకొని చాలామంది భక్తులు ఉపవాసాలు, జాగారం చేస్తారని, ఎంతోమంది భక్తులు పుణ్య స్థానానికి ఇక్కడికి వస్తారని వారికి ప్రసాద వితరణ చేయడం ఎంతో సంతోషం అన్నారు.

ఈ కార్యక్రమంలో పేర్ల విజయచంద్ర వానుపల్లి ఎల్లాజి , మారుపిల్లి పరదేశి, వానుపల్లి సత్యయ్య, అప్పలరాజు, ఈశ్వరరావు, కనక రాజు, అప్పన్న , దాను నగేష్, కాళీ , చంటి తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజు ప్రత్యేక పూజలు

పరవాడ, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం సముద్ర తీరమున వెలసిన శివాలయంలో గురువారం ఆలయ ధర్మకర్త బొంది అచ్చిబాబు ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజు పాల్గొని శివునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర సీతసీ సభ్యురు పైల శ్రీనివాసరావు, జడ్పీటీసీ పీ ఎస్ రాజు , మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు,వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, విశాఖ జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు కోదిగుర్తు దేవి సాంబ, పెద్దముషిడివాడ సర్పంచ్ పల్ల అప్పారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొడ్డపు చిన్నారావు, సబ్బవరం మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాల నాయుడు, రైతు విభాగం అధ్యక్షులు వడ్డాది అప్పలరాజు,పెందుర్తి మండల పార్టీ అధ్యక్షులు గొరపల్లి శ్రీను,పెందుర్తి వైస్ ఎంపీపీ చిరికి దేవుడు,సేవాదళ్ అధ్యక్షులు అవగాడ్డ శ్రీనివాస్, విద్యార్థి విభాగం అధ్యక్షులు చరణ్ రాజ్,కుర్ర వినోద్ కుమార్,కోరాడ చిన్న మహేను, అర్జిలి మాహేను, కోడిగుడ్ల మహేను,చింతకాయల రాము తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని పరిశీలించిన గంటా

మధురవాడ, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. అందులో భాగంగా చంద్రంపాలెం హైస్కూల్ లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. కూటమి బలపరిచిన అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు మద్దతుగా చంద్రంపాలెం, భీమిలి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శిబిరాల వద్ద పార్టీ నాయకులతో కొంతసేపు మాట్లాడారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, భీమిలి పార్టీ అధ్యక్షుడు డి.ఎన్.ఎన్. రాజు, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, మన్యాల సోంబాబు, గేరి గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

తురకలపూడిలో ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీఓ

బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 27 (విశాఖ సమాచారం):- బుచ్చయ్యపేట మండలం తురకలపూడి గ్రామ పంచాయతీ పరిధిలో సచివాలయంలో ఉపాధి హామీ (ఎన్ఆర్ఎస్) పనులను గురువారం ఎంపీడీఓ వి. విజయలక్ష్మి పర్యవేక్షించారు. సకాలంలో కూలీలను డైలీ పనులలో హాజరు పరిచి సమయానికి పనుల నుండి విరమించ చేయాలని మేట్లను ఆదేశించారు. పైలానంతవరకు ఉదయం 6 గంటలకే పనులలో హాజరై 9 లోపు పనులు పూర్తి చేయాలన్నారు. ఎన్ఆర్ఈజిఎస్ పనులలో మధ్యాహ్నం 12 అయిన ఎందలో పడి పనిచేస్తుండడంతో ఎంపీడీవో మెట్లపై అసహనాన్ని వ్యక్తం చేశారు.

ప్రజావ్యతిరేకత తట్టుకోలేకే అక్రమ అరెస్టులు

వాసుపల్లి గణేష్ కుమార్

విశాఖపట్నం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేకనే రెడ్ బుక్ రాజ్యాంగం నడుపుతూ వైసిపి నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని మాజీ ఎమ్మెల్యే, వైసిపి దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వానుపల్లి గణేష్ కుమార్ కూటమి ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. పొసాని అరెస్టు ను ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే వానుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడారు. పవన్, లోకేష్ ఇద్దరి దగ్గర రెడ్ బుక్స్ ఉన్నాయని, భారత రాజ్యాంగం అనుసరిస్తూ నిర్వర్తించాల్సిన బాధ్యతలను తుంగలో తొక్కుతూ కేవలం కక్షపూరిత రాజకీయాలకే పరిమితమయ్యారని మండిపడ్డారు. పొసాని అరెస్టు పవన్ కళ్యాణ్ ఆలోచన అని ఆరోపించారు. ప్రభుత్వ చెందిన ఆంధ్ర ప్రదేశ్ నేడు చంద్రబాబు కబంధ హస్తాలలో ప్రపంచవ్యాప్తంగా ఇమేజ్ డామేజ్ అవుతుందని విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వాళ్లే తగిన గుణపాఠం చెప్తారని వానుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. ఒకటి మాత్రం గుర్తు పెట్టుకోవాలని రాజ్యాంగానికి విరుద్ధంగా నడిచే వారిపై ఎంతటి వారినైనా జగన్మోహన్ రెడ్డి 2.0 లో విడిచి పెట్టేదే లేదన్నారు. భవిష్యత్తులో ఇంతకంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టిన ఎదిరించి నిలబడతామని, తమ వెనుక జననేత జగన్ మోహన్ రెడ్డి అనే మహాశక్తి దేనికి ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో అనలు పరిపాలన జరుగుతుందా అని ప్రశ్నించారు. సామాన్య ప్రజలకి అందని సంక్షేమ ఫలాలు, అభివృద్ధినోచుకొని ఆంధ్రప్రదేశ్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం మాటే లేదన్నారు. కేవలం రెడ్ బుక్కు పేరుతో కక్షపూరితమైన రాజకీయాలు చేస్తూ ప్రజల పక్షాన ప్రశ్నించే వైసిపి గొంతును నులిపేపనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదని వానుపల్లి గణేష్ కుమార్ హెచ్చరించారు. అనలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంటే కేంద్రమంత్రి అమిత్ షా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర పరిణామాలపై కేంద్రం జోక్యం చేసుకొని కట్టడి చేయకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని వానుపల్లి గణేష్ కుమార్ హెచ్చరించారు.

వడ్డాది వెంకన్న ఆలయం వద్ద కళ్యాణ మండపం నిర్మిస్తాం

చోడవరం ఎమ్మెల్యే రాజు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ

బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 27 (విశాఖ సమాచారమ్):- గ్రామపెద్దలు, ఆలయ వంశ పర ధర్మకర్తలు అందరి ఏకాభిప్రాయంతో వడ్డాది వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కళ్యాణ మండపం నిర్మిస్తామని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మరోసారి హామీ ఇచ్చారు. బుధవారం వడ్డాదిలో వెంకటేశ్వర స్వామి 152వ వార్షిక కళ్యాణోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఏకాభిప్రాయం లేనందువలన కళ్యాణ మండపం నిర్మాణం నిలిచిపోయిందన్నారు. వెంకటేశ్వర స్వామికి గ్రామ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ దఫా ఖచ్చితంగా కళ్యాణ మండపాన్ని కట్టి తీరుతామన్నారు. వెంకన్న ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త దొండా కన్నబాబు, దొండా శ్రీరామ్, ఎంపీపీ డి.నాగేశ్వరి దేవి ,కూటమి పార్టీల నేతలు గేదెల సత్యనారాయణ, దొండా నవ్యాసిరావు, నరేష్, అడపా నరసింహమూర్తి, జి. కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ దాడి గోవింద, ధర్మరాజు కార్పొరేషన్ వైస్ర్ ఎస్ఎస్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలియుగ దైవం వడ్డది వెంకటేశ్వర స్వామి కళ్యాణరాట

హాజరైన చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు

బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 27 (విశాఖ సమాచారమ్): బుచ్చయ్యపేట మండలంలో ఉత్తరాంధ్ర ప్రసిద్ధి గాంచిన వడ్డాది గిరిజాంబ గిరిపై కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 152వ వార్షిక కళ్యాణోత్సవాలకు మహాశివరాత్రి సందర్భంగా బుధవారం కళ్యాణాట ప్రతిష్టించారు. అర్చకులు శ్రీకాంత చార్యుల ఆధ్వర్యంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త దొండా కన్నబాబు, వారి అన్న కుమారుడు దొండా శ్రీరామ్ శాస్త్రోక్తంగా పూజలు జరిపి కళ్యాణాట వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు హాజరయ్యారు. స్వామివారికి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యేని ధర్మకర్త ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ధర్మకర్త కన్నబాబు మాట్లాడుతూ మార్చి 9వ తేదీ రాత్రి స్వామివారి దొంగ పెళ్లితో ఉత్సవాలు ప్రారంభమై 15 వ తేదీ పుష్పాంజలి సేవతో ముగుస్తాయి అన్నారు.10న స్వామివారి కళ్యాణం, 14 న నాగవల్లి వసంతోత్సవం నిర్వహిస్తామన్నారు. శివరాత్రి నుండి ఉత్సవ ఏర్పాట్లు ప్రారంభిస్తామన్నారు శివరాత్రి నుండి ఉత్సవ ఏర్పాట్లు ప్రారంభిస్తామన్నారు. ఎమ్మెల్యే రాజు గ్రామ పెద్దల సహకారంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, కూటమి నేతలు అడపా నరసింహమూర్తి, దొండా నవ్యాసిరావు, దొండా నరేష్, దొండా నానాజి, ధర్మరాజు చైర్మన్ ఎస్ఎస్ఎన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

అనకాపల్లి, ఫిబ్రవరి 27 (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):- ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కేంద్రం అనకాపల్లి పట్టణంలోని జీవీఎంసీ పరిధిలోని ఉడేపేట స్కూల్లో ఉన్న 105వ పోలింగ్ కేంద్రాన్ని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సందర్శించారు. అక్కడ తీసుకుంటున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. అలాగే, స్థానిక పోలీసు అధికారులకు కీలక సూచనలు చేశారు. అలాగే మండల కేంద్రం కొంకోట లోని బజార్ వీధి, ఎం.పీ.పీ స్కూల్ నెంబర్. 2 లో గల 104 వ పోలింగ్ కేంద్రాన్ని, అనకాపల్లి జీ.పీ.ఎం.సీ (మెయిన్ స్కూల్) రిసెప్షన్ సెంటర్ ను సందర్శించారు. అక్కడ తీసుకుంటున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. అలాగే, స్థానిక పోలీసు అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ టీ.వి. విజయ్ కుమార్, కసింకోట ఎస్సై మనోజ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

భక్తులకు పులిహోర పంపిణీ

పెదవురం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- మహాశివరాత్రి సందర్భంగా శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంకు వచ్చు భక్తులకు అజమా జెహరమ్మ సేవాసంస్థ మరియు ఉమర్ ఆలీషా రూరల్ డవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పులిహోర మరియు మంచినీళ్లు అందచేయటం జరిగింది.

ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అహ్మద్ ఆలీషా మాట్లాడుతూ పాదగయ క్షేత్రంనకు వచ్చు భక్తులకు ఏదో విధంగా సేవలు అందించాలి అనే ఉద్దేశ్యంతో ఈ రోజు 5000 పులిహోర ప్యాకెట్లు, 5000 మంచి నీరు ప్యాకెట్లు అందించటం జరిగింది. గత 25 సంవత్సరాల నుండి ఉమర్ ఆలీషా రూరల్ డవలప్మెంట్ ట్రస్ట్ మరియు అజమా జెహరమ్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయటం జరుగుతుంది. ఈ సేవా కార్యక్రమాలు వల్ల మేము, చాలా సంతోషాన్ని పొందుతున్నాము. మానవ సేవయే మాధవ సేవ అనే విధంగా మేము ముందుకు వెళుతున్నాము. ఈ సంస్థ ద్వారా మరెన్నో కార్యక్రమంలో చేయటానికి మేము సిద్ధంగా ఉన్నాము అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శ్రీ హుస్సేన్ షా , ఖలీల్ షా, పెదపూడి చంటి మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

విజయనగరం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సి స్థానానికి నిర్వహిస్తున్న ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తనిఖీ చేశారు. పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఆయన ముందుగా జిల్లా కేంద్రంలోని మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అనంతరం భోగాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. ప్రిసైడింగ్ అధికారులు, ఏజెంట్లతో మాట్లాడి పోలింగ్ శాతం, సదుపాయాలు, ఇతర పరిస్థితులపై ఆరా తీశారు. ఓటర్లు ఇబ్బంది పడకుండా, త్వరత్వరగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతోందని చెప్పారు. ఉదయం 8 గంటలకే జిల్లాలోని 29 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ మొదలయ్యిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 5,223 మంది ఓటర్లు ఉన్నారని, ఓటర్లు ఇబ్బంది పడకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. విజయనగరంలో ఎక్కువమంది ఓటర్లు ఉండటం వల్ల ఇక్కడ మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

ఈ పర్యటనలో ఆర్డిఓ డి.కీర్తి, విజయనగరంలో తాసిల్దార్ కూర్మనాధరావు, భోగాపురంలో తాసిల్దార్ సురేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

అనకాపల్లి, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అనకాపల్లి, జీవీఎంసీ పరిధిలోని ఉడ్‌పేట స్కూల్లో ఉన్న 105వ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ తీసుకుంటున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. అలాగే, స్థానిక పోలీసు అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ టీ.వి. విజయకుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కసింకోట, బజార్ వీధి, ఎం.పీ.పీ స్కూల్ నెంబర్:2 లో ఉన్న 104వ పోలింగ్ కేంద్రాన్ని మరియు అనకాపల్లి, జి.వీ.ఎం.సీ (మెయిన్ స్కూల్) రిసెప్షన్ సెంటర్ ను సందర్శించారు. అక్కడ తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లను పరిశీలించి, బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. అలాగే, స్థానిక పోలీసు అధికారులకు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ టీ.వి. విజయ్ కుమార్, కసింకోట ఎస్సై మనోజ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఓటర్ల తీర్పు బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం

తాళ్లపూడి, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- తాళ్లపూడి మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు జరిగిన పోలింగ్ సరళికి, మధ్యాహ్నం నుండి ముగింపు వరకు జరిగిన పోలింగ్ సరళికి చాలా వత్యాసం కనిపించింది. తాళ్లపూడి మండలం లో మూడు పోలింగ్ కేంద్రాల ద్వారా ఓటింగ్ ముగిసే నరికి 1935 ఓటర్లకు గాను పురుషులు 802, స్త్రీలు 458, ఓటు హక్కు వినియోగించు కున్నారు. 65.12 శాతం గా పోలింగ్ నమోదు అయింది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థికి ప్రచారం జోరుగా సాగింది. ప్రధాన ప్రతిపక్ష పార్టీలో లేనప్పటికీ ఎన్నికల సమయంలో ఎన్డీయే కూటమి నాయకులు మాత్రం ఓటర్లను పోలింగ్ బూత్ లకు రప్పించేందుకు అవిరళ కృషి చేసారు. 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ ఎన్డీయే కూటమి కి తప్ప మిగత అభ్యర్థులకు పోలింగ్ ఏజెంట్ లు కూడా లేని పరిస్థితి తాళ్లపూడి

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

మండలం లో నెలకొంది. తాళ్లపూడి హైస్కూల్‌లో 256, 257 నెంబర్ పోలింగ్ స్టేషన్లు, తాళ్లపూడి పంచాయతీ లో 258 నెంబర్ పోలింగ్ స్టేషన్ లు ద్వారా తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఎక్కువ మంది ఓటు వేసే సమయంలో గుర్తింపు కార్డులు తెచ్చుకోక ఇబ్బంది పడ్డారు. కొవ్వూరు ఆర్డీఓ రావు సుస్మిత, అడిషనల్ ఎస్పీ సుబ్బరాజు, కొవ్వూరు రూరల్ సి.ఐ విజయ బాబు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వ రావ్, పార్టీ పరిశీలకులు కె. బాలాజి తదితరులు వోటింగ్ సరళి ని పరిశీలించారు. మండలం లోని టీడీపీ, ఎన్డీయే నాయకులు అంతా తాళ్లపూడి లోనే దర్శనమిచ్చారు. పోలింగ్ బూత్ లు నుండి బ్యాలెట్ బాక్సులను ఇన్చార్జి తాసిల్దార్ మోహన భారతి, రూట్ ఆఫీసర్ కె. రామకృష్ణ , పి.ఓ పి.బాబు ఆధ్వర్యంలో లో రాజమండ్రి లోని ఆర్ట్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ కి తరలించారు.

చోడవరం షుగర్ రైతుల ఆందోళన

చోడవరం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- చోడవరం మండలం గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో రైతులు ఆందోళన దిగారు ఫ్యాక్టరీ మొదలుపెట్టినప్పుడు నుంచి ఇప్పుడు వరకు కూడా రైతులు రోడ్ ఎక్కలేదు అంటూ రైతులు వాపోయారు.ఫ్యాక్టరీ కి వచ్చిన తరువాత చెరుకు కొని రోజులు పాటు ఎండిపోయే పరిస్థితికి తీసుకొచ్చిన షుగర్ ఫ్యాక్టరీ ఎండి ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు సమాధానం చెప్పాలంటూ అప్పటివరకు ఈ ఆందోళన ఆగదు ఉంటూ రైతులు చెప్పగా రైతులు మాట్లాడుతూ చెరుకు వల్ల ఇప్పటికే రైతన్నలు నష్టపోయామంటూ అలాగే ఈ సంవత్సరం నవంబర్ నెలలో ఫ్యాక్టరీ ఓపెన్ అవ్వాల్సి ఉండగా జనవరి నెలలో ఓపెన్ చేయడం వలన ఇప్పటివరకు కాపాడుకుంటూ వచ్చిన రైతులు ఫ్యాక్టరీ కి వచ్చిన తర్వాత ఐదు ఆరు రోజులు పాటు చెరుకు ఎండి పోవడంతో రైతులందరూ ఆందోళనకు దిగామని చెప్పడం జరిగింది.

నయమనంతో చొరవ చూపిన సీఐ అప్పలరాజు

చెరకు రైతులు ఆందోళన చేయడం వల్ల ట్రాఫిక్ కు తీవ్ర ఇబ్బందులు ఏర్పడినప్పటికీ రైతులకు పలుమార్లు నచ్చజెప్పారు. అవసరమైతే చెరకును కేన్ క్యారేజ్ వద్ద కింద అన్లోడు చేయిస్తామని, 144 సెక్షన్ అములులో ఉన్నందున ఆందోళన చేయవద్దని పలుమార్లు నచ్చజెప్పారు. అయినప్పటికీ వారు వినకపోవడంతో ఎండీని రైతుల వద్దకు తీసుకొచ్చి అయనతో మాట్లాడించారు. అయితే రైతులు తొలుత అగ్రహం వ్యక్తం చేసినప్పటికీ,

ఎండి వచ్చి సమాధానం చెప్పాలని రైతుల డిమాండ్ - సంయమనంతో చొరవ చూపిన సీఐ అప్పలరాజు

తర్వాత ఆందోళన విరమించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు కారణంగా బందోబస్తు నిమిత్తం పోలీసులు తక్కువ మంది ఉన్నప్పటికీ వారితోనే ఎండీని సురక్షితంగా పంపించారు.

భూ యజమానుల సమక్షంలోనే లిసర్వే

విజయనగరం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- భూముల యజమానుల సమక్షంలోనే రీసర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. ఆయన బుధవారం భోగాపురం మండలంలో పర్యటించారు. సైలట్ గ్రామంగా ఎంపిక చేసిన రావాడ గ్రామ పరిధిలో జరుగుతున్న సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మ్యాప్‌లను, గ్రౌండ్ ట్రూతింగ్‌ను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎటువంటి తప్పులు లేకుండా రీసర్వే ప్రక్రియను పక్కాగా, పకడ్బంధీగా పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత భూముల యజమానుల సమక్షంలోనే ఈ ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. ఈ పర్యటనలో సర్వేశాఖ ఎడి కె.రమణమూర్తి, తాసిల్దార్ సురేష్, రెవెన్యూ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

బలిఘట్టం ఉత్తరవాహినిలో గంగాహారతి వైభవం

పాల్గొన్న సభాపతి కుటుంబసభ్యులు

నర్సీపట్నం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం ఉత్తరవాహిని నదీ తీరంలో బుధవారం సాయంత్రం మహా శివరాత్రి సందర్భంగా గంగాహారతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, వారి సతీమణి చింత కాయల పద్మావతి, వారి తనయుడు చింతకాయల రాజేష్, వారి సతీమణి దివ్యశ్రీ రాజేష్ కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.గంగాహారతి కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ ఎంతో వైభవంగా కొనసాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గంగా హారతిని వీక్షించారు. గంగా మాత పూజలతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, పూజారుల వేదమంత్రాల నడుమ హారతులు నమర్పణతో ముగిసింది.భక్తులు హారతిని తిలకిస్తూ భక్తి పారవశ్యంతో నంబరాలు జరిపారు. ఈ సందర్భంగా గంగానదీ పుష్కర గాథను పండితులు వివరించారు.

అన్నపూర్ణ అక్షయపాత్ర ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం పంపిణీ

నర్సీపట్నం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- నర్సీపట్నం బలిఘట్టం ఉత్తర వాహిని వద్ద మహాశివరాత్రి సందర్భంగా పుణ్యస్నానానికి వచ్చిన భక్తుల కోసం అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం వద్ద అన్నపూర్ణ అక్షయపాత్ర ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, కోడలు దివ్యశ్రీ రాజేష్ పాల్గొని భక్తులకు స్వయంగా అల్పాహారం పంపిణీ చేశారు.ఉదయం 7 గంటల నుంచి భక్తులకు అల్పాహారం అందజేస్తూ, వారి సేవలో ప్రత్యేక శ్రద్ధ చూపారు. భక్తులంతా మహాశివరాత్రి పవిత్రతను ఆస్వాదిస్తూ, పుణ్యస్నానం అనంతరం ప్రసాదాన్ని స్వీకరించారు.

మృదువైన, పోషకమైన జుట్టు కోసం డీఎల్‌వై హెయిర్ మాస్క్‌తో వేసవి వేడిని అధిగమించండి

విశాఖపట్నం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- వేసవి కాలం సమీపిస్తోంది, దానితో పాటు మండే వేడిని కూడా తీసుకువస్తుంది, ఇది మీ జుట్టు నుండి తేమను తీసివేస్తుంది, దానితో జుట్టు పొడిగా, నిస్తేజంగా మరియు నిర్వహణ కష్టతరంగా మారుస్తుంది. ఈ సీజన్లో మీ జుట్టును ఆరోగ్యంగా మరియు హైడ్రేట్ గా ఉంచడానికి, సరైన పదార్థాలతో దానిని పోషించడం చాలా అవసరం. తేమను లాక్ చేయడానికి, జుట్టును దృఢమైనదిగా చేయడానికి మరియు వేసవి నష్టం నుండి జుట్టును రక్షించడానికి కలబంద మరియు కొబ్బరి ఒక ఖచ్చితమైన చక్కని కలయిక.

మీరు ఈ ప్రయోజనాలను పొందడానికి నులువైన ఇంకా ప్రభావవంతమైన మార్గం కోసం చూస్తున్నట్లయితే, పారామౌట్ అడ్వాన్స్ అలోవెరా ఎన్‌రిచ్డ్ కొబ్బరి నూనె వన్-స్టెప్ పరిష్కారంగా ఉంటుంది. అలోవెరా మరియు కొబ్బరి యొక్క మంచితనంతో సమృద్ధిగా ఉన్న ఈ తేలికపాటి, జిగట లేని ఫార్ములా గొప్ప పోషణను అందిస్తుంది, ఎటువంటి అదనపు తయారీ అవసరం లేకుండా, వేసవిలో మీ జుట్టును 2 రెట్లు నునుపుగా మరియు మృదువుగా చేస్తుంది.



డిఎల్‌వై నరిషింగ్ హెయిర్ మాస్క్‌ను ఇష్టపడేవారికి, మృదువైన పేస్ట్‌లా తయారుచేయడానికి కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్‌తో తాజా అలోవెరా జెలను కలపండి. దీన్ని కుదుళ్ల నుండి కొనల వరకు సమానంగా అప్లై చేసి, సున్నితంగా మసాజ్ చేయండి. సుమారు 30 నిమిషాలు అలాగే ఉంచైనా తర్వాత తేలికపాటి షాంపూతో కడిగేయండి. వారానికి రెండు నుండి మూడు సార్లు ఇలా చేయడం వల్ల తేమను పునరుద్ధరించడానికి, జుట్టు నిస్తేజతను నియంత్రించడానికి మరియు జుట్టును మృదువుగా మరియు పోషకమైనదిగా చేయడానికి తోడ్పడుతుంది.

మీరు డిఎల్‌వై హెయిర్ మాస్క్ తయారు చేయాలని ఎంచుకున్నా లేదా ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్న సమర్థవంతమైన ప్రత్యామ్నాయాన్ని ఎంచుకున్నా, అలోవెరా మరియు కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ యొక్క మంచితనం మీ జుట్టు పోషణతో నిది ఉండేలా మరియు వేసవి అంతా నిర్వహించదగినదిగా ఉండేలా చేస్తుంది.

నేడు జాతీయ సైన్స్ దినోత్సవం

రామన్ ఫలితం లేదా రామన్ ఎఫెక్ట్ అనే విజ్ఞాన దృగ్విషయాన్ని ఆవిష్కారం జరిగిన ఫిబ్రవరి 28 వ తేదీని జాతీయ విజ్ఞాన దినోత్సవం గా భారత ప్రభుత్వం ప్రకటించి నిర్వహిస్తోంది.భారతదేశపు వైజ్ఞానిక రంగంలో ఏకైక నోబెల్ బహుమతి విజేత భారత రత్న చంద్రశేఖర్ వెంకట్ రామన్ తాను సాధించిన రామన్ ఎఫెక్ట్ 1928 ఫిబ్రవరి 28 న అవిష్కరించారు.దీనికి 1930 డిసెంబర్ లో నోబెల్ పరించింది.వికిరణం (రేడియేషన్),పదార్థం (మేటర్)మధ్య జరిగే క్రియా ఫలితం రామన్ ఎఫెక్ట్.కాంతి పాట్లాలు (లైట్ క్వాంటా),పదార్థ అణువులు పరస్పరం శక్తిని మార్చుకుని పరిక్షిప్త కాంతి (ది స్కాటర్డ్ లైట్) లో రంగు మార్పుగా గోచరమౌతుందని ప్రయోగం ద్వారా రుజువు చేశారు రామన్.పదార్థంలో కాంతి లేక శక్తి పాట్లం పాక్షికంగా రూపాంతరం చెందగలదని మొట్టమొదట గుర్తించిన,ముఖ్యుడు చేసింది సి.ఆర్.రామన్.అని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆల్బర్ట్ ఐ న స్టీన్ పేర్కొన్నారు.భౌతిక శాస్త్రంలో మౌలిక స్థానం ఆక్రమించిన రామన్ ఫలితం సాధించడానికి ఆయన కేవలం200 రూపాయలు విలువైన పరికరాలను మాత్రమే ఉపయోగించారు.ఆ తరువాత కాలంలో రామన్ స్పెక్ట్రా,రామన్ స్పెక్ట్రా స్కోపీ అనే భౌతిక శాస్త్ర విభాగాలు ఆవిర్భవించాయి. తమిళనాడు లోని తిరుచిరాపల్లి దగ్గర కావేరీ తీరంలోని తిరుపన కావల్ అనే గ్రామంలో మాతామహుల ఇంట 1888 నవంబర్ 7 న రామన్ జన్మించారు. 475 ప్రభుత్వత్రాలు ప్రచురించిన రామన్ ఐదు మోనోగ్రాఫులు వెలువరించారు.బెంగుళూరు లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ సంస్థను 1934 లోనూ,రామన్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ను 1948 లోనూ స్థాపించారు.సి.వి.రామన్ కు 1954 లో భారతరత్న లభించింది. 1957 లో అంతర్జాతీయ లెనిన్ బహుమతి వరించింది. 1970 నవంబర్ 21 న రామన్ కన్నుమూశారు.

డా.జె.వి.ప్రమోద్ కుమార్
పైడిమెట్ట 9490833108.

పేటీఎం యూజర్లకు స్థానిక భాషల్లో సమాచారం

విశాఖ సమాచారమ్ బ్యూరో: తమ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను స్థానిక భాషల్లో ఏఐ సపోర్ట్ తో అందించేందుకు ఫిలిగా పేటీఎం కీలక నిర్ణయం తీసుకుంది. ఏఐ స్టార్టప్ పర్ ప్లెక్సిటీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. తమ యాప్ లో ఏఐ ఆధారిత సెర్చింగ్ కోసం ఈ ఒప్పందం కుదుర్చుకున్నామని ఈ సౌలభ్యంతో యూజర్లు తమ స్థానిక భాషల్లో తమ సందేహాలకు సమాధానాలు తెలుసుకోవచ్చని పేటీఎం పేర్కొంది. పేటీఎం వ్యవస్థాపకుడు, సీఈవో విజయ్ శేఖర్ శర్మ మాట్లాడుతూ ప్రజలు సమాచారాన్ని యాక్సెస్ చేసి నిర్ణయాలు తీసుకునే విధానాన్ని ఏఐ మార్చివేస్తోంది. పర్ ప్లెక్సిటీతో మేము ఏఐ శక్తిని మిలియన్ల మంది భారతీయ వినియోగదారులకు అందజేస్తున్నామని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత, యాక్సెసిబిలిటీని పెరుగుపరచడానికి వినియోగదారులకు ఏఐ ఆధారిత సేవలు అందించడం ఈ ఒప్పందం లక్ష్యం అని పేటీఎం పేర్కొంది.

ఇదిలా పేటీఎంతో డీపీఐటీ నిన్న మరో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. అంకుర సంస్థలు కార్యకలాపాలు విస్తరించేందుకు, కొత్త ఆవిష్కరణలు చేసేందుక అవసరమైన మెంటార్ షిప్, నాలెడ్జ్ యాక్సెస్, నిధులు, మౌళిక సదుపాయాలు వంటి వాటిల్లో సహకారం అందించేందుకు పేటీఎం కేంద్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. అందులో భాగంగా అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం డీపీఐటీ, పేటీఎం కు చెందిన ఫిన్ టెక్ సంస్థ అవగాహన ఒప్పందంకు సంబంధించిన పత్రాలు బదిలీ చేసుకున్నారు.

చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి

సింగరేణి భవన్ లో సీఎండీ బలరామ్ కు విద్యుత్తేతర బొగ్గు వినియోగదారుల విజ్ఞప్తి

సింగరేణి, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, బరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుందన్నారు.

తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్ఛార్జీలతో కలిసి సింగరేణి భవన్ లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ తెలుసుకున్నారు.

దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ... సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా మరియు విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో కలిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్టు రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు.

సమావేశంలో డైరెక్టర్లు శ్రీ డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), శ్రీ ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ శ్రీ ఎస్.డి.ఎం.సుభాని , జీఎం(మార్కెటింగ్) శ్రీ డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) శ్రీ మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్) శ్రీ ఎన్.వి.రాజశేఖరరావు, జీఎంలు శ్రీ సురేందర్ రాజు, శ్రీ శ్రీవాస్తవ, అడిషనల్ మేనేజర్ శ్రీ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవభారత్, ఐటీసీ, ఓరియంట్ సిమెంట్, అల్ట్రా టెక్ సిమెంట్, దీపీసీ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

ఆ గ్రామానికి అన్నీ కష్టాలే

ఎన్.కోట, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- విజయనగరం జిల్లాలో డోలీ కష్టాలు తప్పడం లేదు. రాత్రి సమయంలో గర్భిణులకు పురి నొప్పులు వస్తే కటిక చీకట్లలోనే అస్పత్రికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామాలకు రాహదారులు లేక రాళ్లు, రప్పలు, అటవీ మార్గంలోనే గర్భిణులను డోలీలోనే తీసుకెళ్తున్నారు. ఆ సమయంలో ప్రసవం జరిగి తీవ్ర ఇబ్బందులు పడిన దుస్థితులు కూడా గతంలో జరిగాయి. ఎన్ని సార్లు స్థానిక అధికారులకు చెప్పినా కనికరించడంలేదు.

శృంగవరపు కోట నియోజకవర్గంలో రేగ పుణ్యగిరి గిరిజన గ్రామం చాలా వెనుకబడి ఉంది. శృంగవరకూ కోటకు ఐదు కిలో మీటర్లు దూరంలో కొండలపై ఈ గ్రామం ఉంది. అయితే గ్రామంలో సరైన సౌకర్యాలు లేవు. రహదారులు లేవు. అంబులెన్సులు రావు. రోగులు, గర్భిణులను డోలీలో కొండరాళ్ల మధ్యనే అస్పత్రికి తీసుకెళ్తున్నారు. రాత్రి అయితే సెల్ ఫోన్లు లైట్లు, టార్చి లైట్లలో అడవి మార్గంలో నడవాల్సి వస్తోంది. రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో అస్పత్రికి తరలించే క్రమంలో నలుగురు మృతి చెందారు.

ఇటీవల కాలంలో డోలీలో తరలిస్తుండగా ఓ మహిళ ప్రసవించారు. ఓ వ్యక్తి అనారోగ్యానికి గురైతే భుజంపై మోసుకుని అస్పత్రికి తీసుకెళ్లిన పరిస్థితి కూడా నెలకొంది. అంతేకాకుండా ఇక్కడి గిరిజనులకు ఇళ్ల సౌకర్యాలు కూడా సరిగా లేవు. గతంలో రోకులు చెడ్డలు నిర్మించారు. అయితే వర్షం పడితే నీటిలోనే గడపాల్సిన పరిస్థితి. ప్రభుత్వ పథకాలకు కూడా ఆమడ దూరంలోనే ఈ గ్రామం ఉంది. అటు పోడు భూముల సమస్య కూడా పెండింగ్‌లోనే ఉంది. అయితే స్థానిక కలెక్టర్ స్పందించి మార్చి 31 లోపు గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. అయితే కొంతదూరం మాత్రమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారని, ఆ తర్వాత నిలిపివేశారని గ్రామస్తులు చెబుతున్నారు. తమ గ్రామం వరకూ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే తమకు స్వాతంత్ర్యం వచ్చినట్లేనని అంటున్నారు.

ఖర్జూర పండ్లలో బంగారం స్మగ్లింగ్.. షాకైన కస్టమ్స్ అధికారులు

ఢిల్లీ, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్న ఓ వ్యక్తిని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి సుమారు 172 గ్రాముల పసిడిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే... ఎస్జీ-756 విమానంలో జెద్దా నుంచి ఢిల్లీకి వచ్చిన 56 ఏళ్ల వయసున్న ఒక ప్రయాణికుడిపై అనుమానంతో కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. బ్యాగేజ్ చెకింగ్ సమయంలో అతని లగేజీపై వారికి అనుమానం వచ్చింది. అతని వద్ద ఉన్న ఖర్జూర పండ్ల మూటను ఓపెన్ చేసి పరిశీలించారు.

దాంతో ఆ పండ్లలో బంగారు ముక్కలను అమర్చినట్లు గుర్తించారు. ఆ ఖర్జూర పండ్ల బ్యాగ్‌లో ఒక బంగారు బైర్ ను కూడా అధికారులు గుర్తించారు. ఖర్జూర పండ్లలో దాచిన ఆ బంగారం మొత్తం 172 గ్రాములు ఉన్నట్లు అధికారులు తెలిపారు. నదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'కుబేర' రిలీజ్ డేట్ వచ్చేసింది.. ఆసక్తికర పోస్టర్ షేర్ చేసిన టీమ్

వరుస సినిమాలతో జోష్ మీదున్న రష్మిక తాజాగా మరో సినిమాతో అలరించేందుకు సిద్ధమయ్యారు. అగ్ర హీరోలు నాగార్జున, ధనుష్‌లతో కలిసి 'కుబేర' అంటూ పలకరించనున్నారు. శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కానుంది. తాజాగా దీని విడుదల తేదీని తెలుపుతూ ఓ ఆసక్తికర పోస్టర్‌ను టీమ్ షేర్ చేసింది.

జూన్ 20న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పంచుకున్న పోస్టర్‌లో నాగార్జున, ధనుష్‌లు ఎదురెదురుగా ఉండగా మధ్యలో బాలీవుడ్ నటుడు జిమ్ సర్భ్ కనిపిస్తున్నారు. ఇదొక భిన్నమైన సోషల్ డ్రామా కథాంశంతో తెరకెక్కుతున్నట్లు అర్థమవుతోంది. ఇందులో ధనుష్ మునుపెన్నడూ చేయని కొత్త పాత్రలో కనిపించనున్నారు. రాజకీయాంశాలకూ ఇందులో పెద్దపీట వేసినట్లు తెలుస్తోంది. పైకి బిచ్చగాడిగా (ధనుష్) కనిపిస్తున్న వ్యక్తి ఎవరు? అతను ఎందుకు అలా మారాల్సి వచ్చింది? అతని నేపథ్యం ఏంటన్నది ఆసక్తికరంగా చూపించబోతున్నారు. నాగార్జున ఇందులో ఈడీ అధికారి పాత్ర పోషిస్తున్నట్లు టాక్.

రష్మిక నటించిన వరుస సినిమాలు హిట్ అవుతున్న నేపథ్యంలో 'కుబేర'పై అభిమానులు అంచనాలు పెట్టుకున్నారు. అగ్ర కథానాయకులు నటిస్తుండడం.. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తుండడంతో ఈ సినిమా కోసం అడియన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో రష్మిక పాత్ర గురించి శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. "మీ పక్కంటి అమ్మాయిగా రష్మిక కనిపిస్తారు. ఇప్పటివరకూ రష్మిక, ధనుష్ కలిసి నటించడం చూడలేదు. ఇందులో వారి స్క్రీన్ ప్రజెన్స్ చాలా కొత్తగా ఉంటుంది" అని అన్నారు.

రజనీకాంత్ చిత్రంలో పూజా హెగ్డే.. అధికారికంగా ప్రకటించిన టీమ్

రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'. నాగార్జున, శ్రుతి హాసన్, సత్యరాజ్, ఉపేంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఆ సినిమాలో పూజా హెగ్డే నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇందులో పూజా భాగం అయినట్లు టీమ్ తెలిపింది.

ఈ చిత్రబృందం ఇటీవల ఓ ప్రీ లుక్ పోస్టర్ విడుదల చేసి ఈ స్టార్ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టాలంటూ పోస్ట్ పెట్టింది. తాజాగా ఆ ప్రీ లుక్ పోస్టర్ పూజా హెగ్డేనంటూ కన్ఫార్మ్ చేసింది. అయితే పూజా ఇందులో కీలక పాత్రలో నటించనున్నారా, లేదంటే స్పెషల్ సాంగ్‌లో కనిపించనున్నారా అనేది తెలియాల్సి ఉంది. అనిరుధ్ ఈ సినిమాకు 'జైలర్'లోని "కావాలయ్యా" పాట తరహాలో ఓ ప్రత్యేక గీతాన్ని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. దీనికోసం పూజా హెగ్డేను ఎంపిక చేశారని అభిమానులు భావిస్తున్నారు.

బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో.. రజనీ మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. అమీర్‌ఖాన్, నాగార్జున, ఉపేంద్ర, శ్రుతి హాసన్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టులో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది.

సూర్య కంటే విజయ్ బెటర్ అంటూ ట్రోల్స్.. జ్యోతిక రియాక్షనిదే

ఇండస్ట్రీలోని అందమైన జోడీల్లో సూర్య-జ్యోతికల జంట ఒకటి. సందర్భం వచ్చినప్పుడల్లా పిల్లలపై పరస్పరం ఒకరిపై ఒకరు ప్రేమను వ్యక్తపరుస్తుంటారు. తన తాజా వెబ్ సిరీస్ 'డబ్బా కార్టెల్' ప్రచారంలో బిజీగా ఉన్న జ్యోతిక.. సూర్యను ఉద్దేశించి పోస్ట్‌ను ట్రోల్స్‌పై స్పందించారు.

తాజాగా జ్యోతిక తన లేటెస్ట్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అయితే ఈ ఫొటో కామెంట్ సెక్షన్‌లో కొందరు నెటిజన్లు సూర్యను ఉద్దేశిస్తూ కామెంట్స్ పెట్టారు. ఇటీవల వచ్చిన ప్రదీప్ రంగనాథ్ సినిమా కలెక్షన్లను సూర్య సినిమా వసూళ్లతో పోలుస్తూ ట్రోల్ చేశారు. అలాగే సూర్య కంటే కోలీవుడ్ హీరో విజయ్ బెటర్ అంటూ ఓ నెటిజన్ కామెంట్ పెట్టారు. దీనికి జ్యోతిక స్పందిస్తూ.. హాస్యాస్పదంగా ఉందనే అర్థం వచ్చేలా నవ్వు ఎమోజీని పెట్టారు. ప్రస్తుతం అమె రిప్లై వైరల్‌గా మారింది.

ఇక జ్యోతిక ప్రధాన పాత్రలో నటించిన వెబ్ సిరీస్ 'డబ్బా కార్టెల్'. నెట్‌ఫ్లిక్స్‌లో ఫిబ్రవరి 28వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. బాలీవుడ్ సీనియర్ నటి షబానా అజ్మి కీలకపాత్రలో నటించారు. హితేశ్ భాటియా దర్శకుడు. మధ్యతరగతికి చెందిన ఐదుగురు మహిళలు.. డబ్బా సర్వీసు ముసుగులో డ్రగ్స్‌ను సరఫరా చేస్తుంటారు. ఈక్రమంలో వీరు ఎలాంటి సమస్యల్లో చిక్కుకున్నారనే కథాంశం ఆధారంగా దీన్ని రూపొందించారు. సూర్య ప్రస్తుతం 'రెట్రో'లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల విడుదలైన దీని టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.

నటుడిగా పేరొచ్చింది... విజయాల స్థాయే పెరగాలి

"అదృశ్య శక్తులతో ముడిపడిన ఓ హారర్ చిత్రమిది. తరచూ వస్తున్న హారర్ కథలకి భిన్నంగా, బలమైన కథ, భావోద్వేగాలున్న చిత్రమిది. నేనొక పారానార్మల్ ఇన్వెస్టిగేటర్‌గా కనిపిస్తా. దర్శకుడు ఈ సినిమా ప్రారంభానికి ముందు ఇచ్చిన మెటీరియల్ చదివాక అదృశ్య శక్తులు ఉంటాయనే నమ్మకం కలిగింది. తెలుగులో ఈ సినిమాని ఎన్. సినిమాస్, మైత్రి సంస్థలు విడుదల చేస్తుండడం ఆనందంగా ఉంది".

"నా ప్రయాణంపై ఒక నటుడిగా, ఒక వ్యక్తిగా చాలా సంతోషంగా ఉన్నా. ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేసే అవకాశం దొరికింది. మంచి నటుడిగా పేరు వచ్చింది. నాకు దక్కుతున్న విజయాల స్థాయే పెరగాలి. అది దృష్టిలో పెట్టుకుని... అటు ఓ నటుడిగా నాలో ఆసక్తిని పెంచే పాత్రల్ని, అదే సమయంలో వ్యాపార విలువలున్న సినిమాల్ని ఎంచుకుంటున్నా".

"ఈ రెండేళ్లకాలంలో నా సినిమాలు విడుదల కాలేదేమో కానీ, నేను మాత్రం పనిచేస్తూనే ఉన్నా. ఈ ఏడాది మొత్తం ఐదు సినిమాలు విడుదలవుతున్నాయి. 'డ్రైవ్' అనే ఓ ప్రయోగాత్మక చిత్రం పూర్తి చేశా. దేవా కట్టా దర్శకత్వంలో 'మయసభ' అనే చిత్రం చేశా. తమిళ, తెలుగు భాషల్లో 'మరకతమణి 2' చిత్రీకరణ జరుగుతోంది. బాలకృష్ణ చిత్రం 'అఖండ2'లోనూ నటిస్తున్నా".

పోలీసుల చేతివాటం..

ఇద్దరు కానిస్టేబుళ్ల అరెస్ట్

రాజానగరం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- హైవే పై వెళ్తున్న ఇద్దరు యువకులను కానిస్టేబుల్లు బెదిరించి డబ్బులు వసూలు చేశారు. దీంతో ఆ ఇద్దరు యువకులు వారిని నకిలీ పోలీసులు అనుకొని.. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం లోని హైవేపై వెళ్తున్న తమను ఇద్దరు నకిలీ కానిస్టేబుల్లు బెదిరించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులకు కీలక విషయాలు తెలిశాయి. రాజానగరం ఏఎస్ కు చెందిన ఇద్దరు కానిస్టేబుల్లే హైవే పై చేతివాటం చూపించినట్లు కనిపెట్టారు. లాలాచెరువు హైవే దగ్గర ఉన్న యువకులను చూసిన ఇద్దరు రాజుపేట కానిస్టేబుల్లు బెదిరించారు. అనంతరం రెడ్ లైట్ ఏరియాలో ఎమ్ పని అని యువకులను భయపెట్టారు. గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నారా అంటూ వారిని ప్రశ్నించడం తో పాటు కేసు పెడతామని బెదిరించారు. దీంతో భయపడిపోయిన యువకులు ఇద్దరు పోలీసుల డిమాండ్ మేరకు రూ. 5 వేలు నగదు రూపంలో మరో 20 వేలు యూపీఐ పేమెంట్ ద్వారా చెల్లించారు. దీంతో పోలీసులు వారిని వదిలిపెట్టగా అక్కడి నుంచి వెళ్లిపోయిన యువకులు.. నకిలీ పోలీసులు తమని బెదిరించి డబ్బులు వసూల్ చేశారని స్టేషన్ లో ఫిర్యాదు చేయగా.. అమాయకులను టార్గెట్ గా చేసుకుని పోలీసులు తమ చేతివాటం చూపించినట్లు తేలింది. దీంతో ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్లను రాజానగరం పోలీసులు అరెస్ట్ చేశారు.

సెమీ ఫైనల్‌లో భారత్ ప్రత్యర్థి ఎవరో?

ఛాంపియన్స్ ట్రోఫీ -2025

ఛాంపియన్స్ ట్రోఫీ -2025లో గ్రూప్ ఎలో ఇప్పటికే సెమీస్ బెర్తులు ఖరారు కాగా.. గ్రూప్ బిలో పోరు రసవత్తరంగా మారింది. గ్రూప్ ఎలో భారత్, న్యూజిలాండ్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచి నాకౌట్‌కు అర్హత సాధించాయి. గ్రూప్ బిలో సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా మూడేసి పాయింట్లతో తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. ఈ రెండు జట్లు ఇంకా ఒక్కో మ్యాచ్ ఆడాల్సివుంది. మరోవైపు, ఇంగ్లండ్‌పై అఫ్గాన్ (2 పాయింట్లు) సంచలన విజయం సాధించి సెమీస్ రేసులోకి వచ్చింది. వరుసగా రెండో ఓటమితో ఇంగ్లండ్ నాకౌట్ రేసు నుంచి నిష్క్రమించింది. దీంతో గ్రూప్ బిలో ఏఏ జట్లు సెమీస్‌కు చేరతాయి, సెమీ ఫైనల్‌లో భారత్ తో ఏ టీమ్ తలపడుతుంది అనే దానిపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

సమీకరణాలు ఇలా..

గ్రూప్ బిలో అఫ్గానిస్థాన్ తో ఆస్ట్రేలియా.. ఇంగ్లండ్‌తో సౌతాఫ్రికా తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌ల్లో ఆసీస్, సౌతాఫ్రికా విజయం సాధిస్తే సెమీస్‌కు అర్హత సాధిస్తాయి.

ఒకవేళ అఫ్గానిస్థాన్ చేతిలో ఆస్ట్రేలియా ఓడితే అఫ్గాన్‌తోపాటు సౌతాఫ్రికా నాకౌట్‌కు చేరుతుంది. అయితే, ఇంగ్లండ్‌పై సఫారీలు ఓడిపోతే ఆసీస్‌కు కొంత అవకాశం ఉంటుంది.

అప్పుడు ఆసీస్, సౌతాఫ్రికా మూడేసి పాయింట్లతో ఉంటాయి. కాని, నెట్ రన్‌రేట్ ఎక్కువగా ఉన్న సౌతాఫ్రికాకే సెమీస్ చేరే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుతం సౌతాఫ్రికా (ం2.140) ఆస్ట్రేలియా (ం0.475) నెట్ రన్‌రేట్‌తో ఉన్నాయి.

భారత్ ప్రత్యర్థి ఎవరు?

భారత్, న్యూజిలాండ్‌ల మధ్య జరిగే మ్యాచ్‌లో విజేత గ్రూప్ ఎలో అగ్రస్థానంలో నిలుస్తుంది. గ్రూప్ బిలోని రెండో స్థానంలో నిలిచిన జట్టుతో మార్చి 4న జరిగే సెమీఫైనల్ 1లో తలపడనుంది.

ఆసీస్, సౌతాఫ్రికా మిగిలిన ఒక్కో మ్యాచ్‌లో గెలిచి న్యూజిలాండ్‌ను టీమ్‌ఇండియా ఓడిస్తే తొలి సెమీస్‌లో భారత్, ఆస్ట్రేలియా తలపడతాయి. కివీస్ చేతిలో రోహిత్ సేన ఓడితే.. దక్షిణాఫ్రికా, భారత్ సెమీఫైనల్ 1 జరుగుతుంది.

ఆస్ట్రేలియాను అఫ్గానిస్థాన్ ఓడించి, ఇంగ్లండ్‌పై దక్షిణాఫ్రికా విజయం సాధిస్తే గ్రూప్ ఎలో భారత్ అగ్రస్థానంలో ఉండే అఫ్గాన్‌తో తలపడుతుంది. ఒకవేళ భారత్ న్యూజిలాండ్ చేతిలో ఓడిపోతే దక్షిణాఫ్రికాను ఢీ కొడుతుంది.

దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాలు తమ మ్యాచ్‌ల్లో ఓడితే భారత్, అఫ్గాన్‌ల మధ్య తొలి సెమీ ఫైనల్ ఉంటుంది.

హైదరాబాద్‌లో బంగ్లాదేశీయుల

అక్రమ కార్యకలాపాలు

ఎమ్మెల్యే రాజా సింగ్ ట్వీట్

హైదరాబాద్, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- హైదరాబాద్ నగరంలో మరోసారి బంగ్లాదేశీయులు అక్రమ కార్యకలాపాలు చేస్తూ పట్టుబడ్డారని ఎమ్మెల్యే రాజా సింగ్ ట్వీట్ చేశారు. ఆయన తన ట్వీట్‌లో "నకిలీ హిందూ పేర్లను ఉపయోగించి బంగ్లాదేశ్ నుంచి పశ్చిమ బెంగాల్ నుంచి హైదరాబాద్‌లో రోహింగ్యాలు చొరబడ్డారు. అలాగే వారు ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా వంటి ప్రధాన నగరాల్లో వ్యాపించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా, హైదరాబాద్ పాతబస్తీ అక్రమ బంగ్లాదేశీలు, రోహింగ్యాలకు బలమైన కోటగా మారింది. అక్రమంగా దేశంలోకి చొరబడిన పీరుసెక్స్ రాకెట్, మానవ అక్రమ రవాణాకు పాల్పడినట్లు ఈ రోజు వెల్లడైంది. ఇలాంటి ఘటనలపై పాతబస్తీలోని ముస్లిం నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఇది అందరూ ఆలోచించాల్సిన సమయం.. అక్రమ చొరబాట్లు కేవలం భద్రతకు ముప్పు మాత్రమే కాదు. హైదరాబాద్ భవిష్యత్తు పై దాడి. తెలంగాణ వ్యాప్తంగా అక్రమ చొరబాట్ల దారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడానికి ఐపీఎస్ అధికారి అధ్యర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలి." అని తన ట్వీట్ ద్వారా ఎమ్మెల్యే రాజా సింగ్ డిమాండ్ చేశారు. కాగా బుధవారం సాయంత్రం హైదరాబాద్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ , సౌత్ జోన్ టీమ్, చాదర్‌ఘాట్, ఖైరతాబాద్ పోలీసులు ఏకకాలంలో చాదర్‌ఘాట్, ఖైరతాబాద్‌లోని అక్రమ వ్యభిచార గృహాలపై దాడులు నిర్వహించి (18) అక్రమ వలసదారులను అరెస్టు చేశారు. వీరంతా పశ్చిమ బెంగాల్ కు చెందిన వారిగా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం.. ఉపకార్ ట్రస్ట్ చైర్మన్ డా.కంచర్ల

శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో శివరాత్రి అన్నసమారాధన

విశాఖపట్నం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):-అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ చైర్మన్, ప్రముఖ సినీ నిర్మాత డా. కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా విశాఖలోని శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో ఆయన గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అనంత ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీనివాస్ పట్నాయక్ ,టీడీపీ నాయకులు కాళ్ల శంకర్ లతో కలిగి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరమశివుడికి ఎంతో ప్రీతికరమైన శివరాత్రి రోజున ఈ ప్రాంత వాసులకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. మంచి మనసుతో లేనివారికి చేయూత నందిస్తూ.. దైవ కార్యక్రమాల్లో నిత్యం పాలుపంచుకుంటూ ఈ ప్రాంత వాసుల మన్ననలు పొందుతున్నారని అన్నారు. ఒక ఉన్నత లక్ష్యంతో సేవా కార్యక్రమాలు చేపట్టే డా.కంచర్ల మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అంతకు ముందు ఆదర్శ గ్రామ యువజన సేవా సంఘం యూత్ సభ్యులు, మహిళలు డా.కంచర్లకు ఘన స్వాగతం పలికి, స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ సుధీర్, నాగు, అరుణ, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఆధ్యాత్మికంగా రంజాన్ మాసం ఎంతో పవిత్రం

హైదరాబాద్ హలీం సెంటర్ ను ప్రారంభించిన సీతంరాజు సుధాకర్

విశాఖపట్నం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- ఆధ్యాత్మికంగా రంజాన్ మానం ఎంతో పవిత్రమని దక్షిణ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ఎస్టిఆర్ వైద్య సేవ చైర్మన్, సీతంరాజు సుధాకర్ అన్నారు రంజాన్ మానం పురస్కరించుకొని జగదాంబ జంక్షన్, మహారాణిపేట మక్కా మసీద్ సమీపంలోని హైదరాబాద్ హలీం సెంటర్ ను ఆయన చేతుల మీదుగా గురువారం సాయంత్రం ప్రారంభించారు. రంజాన్ మానం ఉపవాస దీక్ష అనంతరం ముస్లిములు స్వీకరించే హలీం సెంటర్ ను ప్రతి ఏటా నిర్వహించడం మంచి సాంప్రదాయమని, అభినందనీయమని అన్నారు, ప్రపంచంలోనే సైన్స్ అభివృద్ధి చెందిన రోజుల్లో సాయంత్రం ఆహారంగా ఉపయోగించినట్లు తెలిపారు. హలీమ్ అనేది దక్షిణ ఆసియా, మధ్యప్రాచ్యం మరియు మధ్య ఆసియాలో విస్తృతంగా వినియోగించబడే ఒక రకమైన వంటకం. దీప్ ప్రాంతం నుండి ప్రాంతానికి మారుతూ ఉన్నప్పటికీ, బచ్చిక్కంగా గోధుమలు లేదా బార్లీ, మాంసం మరియు కాయధాన్యాలు ఉంటాయి. పప్పు మరియు సుగంధ ద్రవ్యాలలో మాంసాన్ని నెమ్మదిగా ఉడికించడం ద్వారా దీనిని తయారు చేస్తారని అన్నారు. అనంతరము హలీమ్ సెంటర్ నిర్వాకుడు ఏజెత్ షేక్ జుబేర్ మాట్లాడుతూ పాకశాహారం. హైదరాబాదీ హలీమ్ అనేది అధిక కేలరీల వంటకం , ఇది నెమ్మదిగా జీర్ణమయ్యే మరియు త్వరగా మండే పదార్థాలను కలిగి ఉండటం వలన తక్షణ శక్తిని ఇస్తుంది. ఇందులో యాంటీ-ఆక్సిడెంట్లు అధికంగా ఉండే డ్రై ఫ్రూట్స్ కూడా ఉంటాయి. మాంసం మరియు డ్రై ఫ్రూట్స్ దీనిని అధిక ప్రోటీన్ ఆహారంగా చేస్తాయని,అధిక కేలరీల భోజనం, ఇందులో అధిక మొత్తంలో కార్బోహైడ్రేట్లు, కొవ్వు మరియు ప్రోటీన్లు ఉంటాయి. ఈ కలయిక రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతుంది మరియు డయాబెటిస్ ఉన్నవారిలో హైపర్గ్లైసిమియా (అధిక రక్తంలో చక్కెర) కు దోహదం చేస్తుందన్నారు. ఈ హలీం సెంటర్ 40 రోజుల పరకు కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ స్టేట్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఐ ఎం ఫరూఖీ, విశాఖపట్నం శరత్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ లతీఫ్ , కైలాసపురం మసీదు అధ్యక్షుడు ముస్సీరు ఖాన్,35వ వార్డ్కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, టీడీపీ నాయకులు బత్తిన నవీన్ జాఫరల్లా అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు టిడిపి నాయకులు నిబ్బంది పాల్గొన్నారు.

విశాఖలో స్వచ్ఛ సర్వేక్షన్ ప్రారంభం

నగర ప్రజల అభిప్రాయం ముఖ్య భూమిక.

జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ.



విశాఖపట్నం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- విశాఖ నగరంలో జీవీఎంసీ పరిధిలో 2024 సంవత్సరంనకు సంబంధించి స్వచ్ఛ సర్వేక్షన్ ప్రారంభమైందని, విశాఖ నగర ప్రథమ స్థానం లక్ష్యంగా జీవీఎంసీ యంత్రాంగం కృషి చేస్తుందని, విశాఖ నగర ప్రజల అభిప్రాయ సేకరణ ముఖ్య భూమికని, అందుకు విశాఖ నగర ప్రజలు తమ అమూల్యమైన అభిప్రాయాలను స్వచ్ఛ సర్వేక్షన్ లో తెలియపరచాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్ చార్జ్ కమిషనర్ ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ గురువారం పత్రికా ప్రకటన ద్వారా నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే విశాఖ నగరంలో 2024 సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షన్ ప్రారంభమైందని, అందుకు సంబంధించి విశాఖ నగరంలో నిత్యం ప్రతి ఇంటి నుండి విభజించిన వ్యర్థాల సేకరణ, తరలింపు, రోడ్లు, కాలువల పరిశుభ్రత, మార్కెట్లు, బజార్లు, పార్కులు,ఉద్యానవనాలు, ఇతర బహిరంగ ప్రదేశాలలో అధికారుల పరిశుభ్రత నిర్వహణ, రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ (ఆర్.ఆర్.ఆర్) కేంద్రాలు వాటి వినియోగం గురించి ప్రజలకు అవగాహన,పబ్లిక్ టాయిలెట్లు పరిశుభ్రత, వాటి నిర్వహణ, పారిశుద్ధ్య పనుల ఫిర్యాదులపై అధికారుల స్పందన, పనితీరుపై ప్రజల సంతృప్తి తదితర అంశాలపై విశాఖలో స్వచ్ఛ సర్వేక్షన్ కొరకు పలు ప్రశ్నలకు గానూ ప్రజల నుండి ప్రజా అభిప్రాయ సేకరణ ప్రారంభమైందన్నారు.

అయా ప్రశ్నలపై ప్రజాభిప్రాయ సేకరణ స్వచ్ఛ సర్వేక్షన్ బృందం నేరుగా ముఖాముఖిగా, అలాగే స్వచ్ఛత యాప్, వెబ్సైట్ లింకు ద్వారా సేకరిస్తుందన్నారు. ఇప్పటికే విశాఖ నగరం దేశంలోనే పరిశుభ్ర నగరంగా 4వ స్థానాన్ని పొంది ఉన్నదని, విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి దిశగా తీర్చిదిద్దుటకు జీవీఎంసీ యంత్రాంగం నిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, నగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దుతుందన్నారు. విశాఖ నగర అభివృద్ధి దృష్ట్యా నగర ప్రజలు ఈ ప్రశ్నలకు స్వచ్ఛ సర్వేక్షన్ బృందం నేరుగా ముఖాముఖిగా మీ వద్దకు వచ్చినప్పుడు అలాగే స్వయంగా మీరే ఈ %మ్ర్జాం://ంఎఎబతీఎఱిఅ.శితీస్ర/టవ పంఱ్ఱుఎఎ% లింకు సందు గాని లేదా %ాఱ్ఱుఎష్ట్రఱ్ఱు వీశిఎళారూ% యాప్ ద్వారా గాని మీ ఫోన్లో %ళారూ% (ఒన్ టైమ్ పాస్ వర్డ్) ను సమాదు చేసి తమ అమూల్యమైన అభిప్రాయాలను తెలిపి విశాఖ నగర అభివృద్ధికి, విశాఖ నగరం దేశంలోనే ప్రథమ స్థానం లక్ష్యసాధనకు సహకరించాలని అదనపు కమిషనర్ కోరారు. ఈ విషయమై ప్రజల అవగాహన కొరకు వార్డు కార్యదర్శులు అన్ని సచివాలయాల పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సహకారం అందిస్తున్నారని, వారి సేవలను నగర ప్రజలు వినియోగించుకుంటూ స్వచ్ఛ విశాఖ లక్ష్యసాధనకు సహకరించాలని అదనపు కమిషనర్ విశాఖ నగర ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

గుల్లేపల్లి గ్రామంలో వైభవంగా

సీతారాముల తీర్థం



కే కోటపాడు, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి జిల్లా, కే కోటపాడు మండలం, గుల్లేపల్లి గ్రామంలో గురువారం అత్యంత వైభవంగా సీతారాముల తీర్థ మహోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తీర్థాలు రాబోయే తరాలకు దిక్కుచూపా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే గ్రామంలోని ప్రజలు ఉదయం నుంచి ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. సర్పంచ్ బందారు దేవుళ్ళు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తీర్థ మహోత్సవంలో ఎంపీటీసీ సభ్యుడు కసిరెడ్డి దేముడు బాబు, కూటమి నాయకులు రాళ్లపల్లి దేముడు బాబు, నీటి సంఘం ప్రెసిడెంట్ తంగేటి ముత్యాలు(శ్రేము) బోను గంగు నాయుడు,గేదెల ప్రసాద్ రాళ్లపల్లి శ్రీరామ్ మూర్తి, కడుపుట్ల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

పల్స్ ఉద్యోగులకు పీఎఫ్ ఎగవేత

విశాఖపట్నం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- ఉద్యోగులకు పల్స్ సీఈఓ గేదెల శ్రీనుబాబు కుచ్చుటోపీ పెట్టారు. ఉద్యోగులకు జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు పెడుతుండడంతో ఇప్పటికే వారంతా రోడ్డెక్కారు. మంగళవారం కూడా ఉద్యోగులు విశాఖలో ఆందోళన నిర్వహించారు. జీతాలు మాత్రమే కాకుండా పీఎఫ్ చెల్లింపులు కూడా చెల్లింపబడలేదు. దీంతో అకౌంట్ ఫ్రీజ్ చేసిన అధికారులు తాజాగా నోటీసులు అందజేశారు.

రెల్లి కులస్తులను

ఎస్సీ- ఏ గా పరిగణించాలి

విశాఖపట్నం, ఫిబ్రవరి, 27, (విశాఖ సమాచారమ్):- రాష్ట్రంలో రెల్లి కులస్తులను ఎస్సీ ఏ గా పరిగణించి ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ రాష్ట్ర రెల్లి అభివృద్ధి సంఘం అధ్యక్షులు కొట్టాన రవి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ , విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే ఘన బాబులకు బుధవారం వినతి పత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం రాకతో రెల్లి కులస్తులను అండగా ఉంటుందని భావిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే గణబాబు ను కలిసిన వారిలో సంఘం ప్రతినిధులు ఉన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Office (Raghunath) : 7013785256, Arilova (D.Venkatesh) : 94937 77970.
Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Anakapalli (M.Krishna Rao) : 63023 75539, Chintapalli (Srinivas) : 94923 40861.
Bheemunipatnam (B.Appalareddy) : 98662 78981, Srikakulam (Ramarao) : 70321 98574, Pithaapuram (staalin) : 94912 23264,

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.